గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

సంపుటి 8 ● సంచిక 3 ● జూన్ 2025 ● వెల రూ.18/-

# తేటతెలుపు

తెలుగు మాసపత్రిక

భావనలు



## పితృ దినోత్సవం
### ప్రత్యేక సంచిక

RAMRAJ
COTTON
WHITE SHIRTS

# CLASSICS EMIT PURE PRESENCE.



When the sun blazes, tradition steps up in style. Ramraj Cotton's 100% Pure Cotton White Shirts are a timeless style statement, cool to wear and cooler to flaunt. This is heritage, tailored for the heat.


Available at Ramraj Showrooms and All Leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

నాన్న ప్రేమాభిమానాలను గ్రహించి, గౌరవమర్యాదలతో
ఆయన ద్వారా జీవితానుభవాల సారాన్ని గ్రహించి
అత్యుత్తమమైన తండ్రిగా మారేందుకు తగిన దారిని చూపించే

# పితృదినోత్సవం

## ప్రత్యేక సంచిక




అనే ఉపయుక్తమైన పుస్తకాన్ని
మీకు అందించడాన్ని
గౌరవప్రదంగా భావిస్తున్నాము.

# గౌరవనీయులకు...

**నమస్కారం.**

రామ్‌రాజ్ కాటన్ ద్వారా నాణ్యమైన వస్త్రాలను ఉత్పత్తి చేసి అందించడం ద్వారా చేనేత కార్మికుల గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేస్తున్నాము. అంతేకాకుండా చేనేత కార్మికుల గొప్పతనాన్ని సంగీత రూపంలో ప్రజలకు తెలియజేయాలని ఆశించాము. అందుకోసం చేనేత కార్మికుల జీవితాలను కీర్తించేవిధంగా ఐదు పాటలతో కూడిన ఆల్బమ్‌ను విడుదల చేశాము. చేనేత వృత్తిని చేస్తుండే తండ్రి యొక్క ప్రత్యేకతను గురించి అందులో ఒక పాట ఉంది. ప్రతిరోజూ ఇతరులకు కొత్త పంచెలను నేతచేసి, అందిస్తూ, తను మాత్రం చిరిగిన పాత పంచెను ధరిస్తుండే స్థితిలో ఉన్నప్పటికీ, కూతురుకు ఓ ఉన్నతమైన తండ్రిగా ఆయన జీవిస్తున్నాడనే విషయాన్ని అవగతం చేసే పదాలతో కూడిన పాట అది.



‘మా నాన్న నాకు దేవుడే...
నన్ను మోస్తూ నడిచిన భూమి...
నాన్న అనే పదం చిన్నదే...
అందులోనున్న అర్థం పెద్దదే...
అన్ని బంధాలు అందులో ఉంటుంటాయి...
ఆయన ప్రేమను కొలువగల లెక్కలే లేవు...
నాన్నతో ఉంటే భయమనేదే ఉండదు...
ఆయనతో ఇక్కడ ఏ ఒక్కరూ సరితూగలేరు...’

అంటూ కొనసాగుతుండే ఆ పాటలో ‘ఐదేళ్ళ వరకు నాన్న ఒడి కూడ ఒక గర్భాశయమే’అనే వాక్యం ఉంది. పిల్లలు పెరిగేకొలదీ దూరం కూడ పెరుగుతూ ఉంటుందనే విషయాన్ని అవగతం చేసే వాక్యం అది.

పసిప్రాయంలో ఉన్నప్పుడు పిల్లలకు తండ్రితో ఉంటుండే సాన్నిహిత్యం పెరిగేకొలదీ తగ్గిపోతుంటుంది. తల్లి ప్రేమానురాగాలు, ఆమె మాటల్లో తెలుస్తుంటాయి. ఆమె చక్కగా వ్యక్తీకరిస్తుంటారు. కానీ, అంతగా మాట్లాడని, వ్యక్తీకరించని తండ్రి యొక్క ప్రేమాభిమానాలు కూడ అధికంగానే ఉంటుంటాయి. ‘నా కూతుళ్ళు, కుమారులపట్ల నేను అమితమైన ప్రేమాభిమానాలను కురిపిస్తుంటాను’అని చెప్పే అవకాశం చాలామటుకు తండ్రికి లభించడం లేదు. తండ్రికి ఒక సమస్య ఎదురవుతున్నప్పుడు, సాధారణంగా పిల్లలకు, తండ్రికి మధ్యనున్న సాన్నిహిత్యం బహిర్గతమవుతుంటుంది.

ఎటువంటి ఇబ్బందులు లేని ఒకరోజు, ‘మాకు ఈ ప్రపంచాన్ని పరిచయం చేసి, మేమే మీ యొక్క ప్రపంచంగా జీవిస్తోన్న నాన్నా... మీ పిల్లలుగా పుట్టడం మా భాగ్యం’’అంటూ ప్రేమాభిమానాలను వ్యక్తీకరించే రోజుగా, ప్రపంచవ్యాప్తముగా ప్రతి సంవత్సరం జూన్ నెలలో ‘పితృదినోత్సవం’ వేడుక జరుపుకోబడుతోంది.

గర్భంలో మోస్తూ జన్మనిచ్చినది అమ్మ అయితే, ఈ ప్రపంచాన్ని పరిచయం చేసి, భుజాలపై మోసిన వ్యక్తి నాన్న. పాశ్చాత్య పద్ధతిగా ఉన్నప్పటికీ, మంచి పద్ధతులను ఎక్కడి నుంచి అయినా స్వీకరించడం ఉత్తమం. సాధారణంగా పురుషుల యొక్క ప్రపంచం, నిరంతర కృషి, త్యాగాలతో నిండివుంటుంది. దేశానికి సైనిక వీరుడు రక్షణ కల్పించినట్లుగా, ఇంటి భద్రతకు తన జీవితాన్ని అంకితం చేస్తుంటాడు బాధ్యత గల తండ్రి.

తమ పిల్లలకోసం, వారి యొక్క ఉన్నతికోసం, కొవ్వొత్తిగా కరిగిపోతూ కాంతిని అందించే తండ్రి



యొక్క వ్రాయబడని చరిత్రలు, తెలియని చరిత్రలు ఎన్నెన్నో! మాత, పిత, గురు, దైవం అంటూ మనం ప్రణమిల్లవలసిన వారి యొక్క వరుసక్రమం చెప్పబడింది. దేవునికి ముందు పూజింపబడవలసిన వారు, తల్లిదండ్రులే. భారతీయ సంప్రదాయములో మనము ఈ పద్ధతిని పాటిస్తున్నాము.

అమెరికా దేశానికి చెందిన ఒక సైనికవీరుని కూతురే, 'పితృదినోత్సవం' వేడుక ప్రారంభం కావడానికి కారణకర్త. సొనారా అనే అమెరికన్ యువతి 16 యేళ్ళ ప్రాయంలో తల్లిని కోల్పోయినప్పుడు, ఆమె తండ్రి విలియమ్ జాక్సన్ కుటుంబ బాధ్యతలను పూర్తిగా స్వీకరించాడు. తన కుమార్తెను కంటికి రెప్పలాగ చూసుకున్నాడు. ఒక తల్లిగా మారిపోయిన తండ్రి ప్రేమాభిమానాలతో పులకరించిపోయిన సొనారా 'మాతృదినోత్సవం'లాగానే 'పితృదినోత్సవం'ను కూడ వేడుక చేసుకోవాలని వాషింగ్టన్ మహానగర అధ్యక్షునికి వినతి పత్రాన్ని పంపించింది.

అమెరికాలో సొనారా ప్రార్థనలు చేస్తుండే చర్చిలో, ఆ యువతి వినతిని అంగీకరించి, విలియమ్ జాక్సన్‌ను గౌరవించినట్లుగా, ఆ తరువాత వాషింగ్టన్ మహానగరపు అధ్యక్షుడు, 'పితృదినోత్సవం' జరుపుకునేందుకు అంగీకారాన్ని తెలిపినట్లుగా, ఆ తదనంతరం పితృదినోత్సవాన్ని అమెరికా దేశమంతటా వేడుక జరుపుకోవడం మొదలైనట్లుగా చెప్పబడుతోంది. నేడు ప్రపంచవ్యాప్తంగా పితృదినోత్సవం వేడుక జరుపుకోబడుతోంది.


కూతురుకి, కుమారునికి మొదటి హీరోగా ఉంటుండేది తండ్రే. నిర్ణయాన్ని తీసుకోగల ప్రతిభ, సమస్యలను ఎదుర్కోగల మానసిక బలం, కుటుంబాన్ని కాపాడగల మంచి పద్ధతులు అంటూ అన్ని విషయాలు తండ్రి నుంచే నేర్చుకుంటుంటారు. అదేవిధంగా తండ్రి యొక్క చెడు అలవాట్లను పిల్లలు కూడ అలవాటు చేసుకోవడాన్ని చూస్తున్నాము. కఠినమైన పదజాలాన్ని మాట్లాడుతుండే పిల్లలు, ఆ యా మాటలను తండ్రి నుంచే నేర్చుకుంటున్నారని ఒక సర్వేక్షణ యొక్క సారాంశం. 'తండ్రి మాటను మించిన మంత్రం లేదు'అని ఓ నానుడి, తండ్రి యొక్క మాటలు ఎంత బలమైనవనే విషయాన్ని అవగతం చేస్తుంటుంది.

తండ్రి మాటలే పిల్లల జీవితాలలో ప్రతిఫలిస్తుంటాయని అనుకుంటే, పనులను గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఒక తండ్రి, తన పిల్లలకు అందించాల్సిన గొప్ప ఆస్తి, మంచి పద్ధతులతో కూడిన జీవితమే. వాటిని మాటలలో చెప్పడం కంటే, జీవించి చూపిస్తున్నప్పుడు, పిల్లలు ఆ యా పద్ధతులను చక్కగా పాటించడాన్ని మొదలుపెడుతుంటారు.

పిల్లలు సంతోషానందాలు, తృప్తికరమైన జీవితాన్ని పొందేందుకు, తండ్రి యొక్క బాధ్యత ముఖ్యమైనది. ఇంటికి, దేశానికి, సమాజానికి చేయవలసిన విధులను తండ్రి ద్వారా పిల్లలు నేర్చుకోవడం జరుగుతుంటుంది. ఒక ప్రత్యేకమైన రోజున, ప్రేమాభిమానాలను పంచుకోవడమే కాకుండా, బాధ్యతలను అవగతం చేసుకునేదిగా కూడ ఉండటం ముఖ్యాతిముఖ్యం.

మాతృమూర్తులను గౌరవించేవిధంగా 'మాతృదినోత్సవం' వేడుకగా జరుపుకోవడం మొదట ప్రారంభమైనప్పటికీ, 'పితృదినోత్సవం' జరుపుకుంటున్నప్పుడు 'తల్లిదండ్రులు' అనే ఇద్దరి జీవితం పరిపూర్ణతను పొందుతుంటుంది. పరిశ్రమను ఋజువర్తనతో చేయడాన్ని, కుటుంబానికి ప్రేమాభిమానాలను పంచడాన్ని, సామాజిక అభివృద్ధికి తగిన కృషి చేయడమనే విషయాలను, నేను మా నాన్నగారి దగ్గర్నుంచే నేర్చుకున్నాను, ఈ బాధ్యతాయుతమైన భావోద్వేగాలే ఆయన నాకు అందించిన చాలా గొప్ప ఆస్తి. ఆ బాధ్యతాయుతమైన భావోద్వేగంతోనే నా కూతుళ్ళకు కూడ అత్యుత్తమ తల్లులుగా ఉంటూనే, అత్యుత్తమ తండ్రులవలె జీవించేందుకు ప్రయత్నించమని అవగతం చేశాను.

ప్రేమాభిమానాలను వ్యక్తీకరిస్తూ, బాధ్యతలను గ్రహించే రోజుగా ప్రపంచ పితృదినోత్సవం కొనసాగాలి. ఈ రోజు వేడుక చేసుకుంటూ తండ్రి యొక్క ఘనతను, ఆయన త్యాగనిరతిని మనం గ్రహించాలి. కుటుంబ సంక్షేమం కోసం, అహర్నిశలు అవిరళ కృషి చేస్తూ, కుటుంబం కోసం జీవితాలను అంకితం చేస్తోన్న తండ్రులు అందరికీ రామ్‌రాజ్ కాటన్ సంస్థ యొక్క శుభాకాంక్షలు.



The Culturepreneur

**గురుకృప**

**సర్వేజనా సుఖినోభవంతు!**

**కె.ఆర్. నాగరాజన్**

**వ్యవస్థాపకులు**

**రామ్‌రాజ్ కాటన్**



# ఉన్నతమైన తండ్రిలాగ ఉండండి!

కుమారుడు, ఉద్వేగాన్వేషణలో తొమ్మిది ముఖాముఖి పరీక్షలకు హాజరై, నీరసంగా ఇంటికి చేరుకున్నాడు. ఈసారి కూడ అతనికి నిరాకరణలే ఎదురయ్యాయి. కళాశాల చదువు ముగించినప్పట్నుంచి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తూ, ప్రతి ప్రయత్నంలో ఓడిపోతూనే వున్నాడు. ఎప్పుడైనా లభిస్తుండే తాత్కాలిక ఉద్యోగాలు సైతం కొన్నాళ్ళపాటే కొనసాగుతున్నాయి.

''వాడొక పనికిమాలినోడు. వాడిని చదివించడానికి ఖర్చు చేసిన డబ్బులన్నీ వృథా. వాడు ఏ ఒక్క ఉద్యోగాన్ని పొందలేడు''అంటూ బంధువులు హేళనగా మాట్లాడుతుండటం సర్వసాధారణమైపోయింది. చదువు కోసం బ్యాంకులో తీసుకున్న విద్యా ఋణానికి సంబంధించిన వాయిదాలను చెల్లించమంటూ బ్యాంకు అధికారులు ఒత్తిడి పెట్టసాగారు. ఇంట్లోవారికి తెలియకుండా అతను ప్రేమిస్తోన్న ప్రేమికురాలు, ''మా ఇంట్లో పెళ్ళి చేయాలని తొందరపెడుతున్నారు. నీకు ఉద్యోగం లేకుండా మా ఇంట్లోవాళ్ళను ఒప్పించలేను. వేరే దారి లేనప్పుడు వాళ్ళు చూసిన సంబంధాన్నే ఒప్పుకోక తప్పదు''అంటూ భయపెట్టసాగింది.

ఇటువంటి ఒత్తిళ్ళ మధ్య మరలా ఒక నిరాకరణను ఎదుర్కొని ఇంటికి చేరుకున్నాడు. నేరుగా తండ్రి దగ్గరకు వెళ్ళి, ''నన్ను మన్నించండి నాన్నా. మీరు ఎదురుచూసినట్లుగా నేను విజయాలను సాధించలేకపోతున్నాను. నాకస్సలు ఉద్యోగమే దొరకదనుకుంటాను. నిజంగానే నేనొక పనికిమాలినవాడిని''అని అన్నాడు.

ఆ తండ్రి తన కుమారుని ఆప్యాయతానురాగాలతో కౌగిలించుకుని, ''బాబూ, జీవితంలో సంతోషానందాలు, కష్టనష్టాలు ఎదురవుతూనే వుంటాయి. ఏ ఒక్కటీ నిరంతరం కాదు. నిన్ను ఎందుకు నిరాకరిస్తున్నారనే కారణాన్ని ముందుగా కనిపెట్టు. తప్పులను తెలుచుకుంటూ అవమానంగా భావించవద్దు. వాటినుంచి తగిన పాఠాలను నేర్చుకో! నా సంతోషానికి ఎప్పుడూ నువ్వే కారణంగా ఉంటున్నావు. ఏ విషయంలోనైనా మంచి ప్రయత్నాలను ప్రారంభించు. ఇక్కడ నిరాకరిస్తున్నారంటే, ఇంతకంటే గొప్ప ఉద్యోగం దొరుకుతుందని నమ్ము. నిరంతర కృషి, ఆసక్తి నీకు మంచి అవకాశాలను అందిస్తుంటాయి. ఈ ప్రపంచంలోని కొన్ని కోట్లమందిలో నువ్వు కూడ ఒకడివిగా ఉండవచ్చు. కానీ నాకు నువ్వే ప్రపంచం. నేను ఎప్పుడూ నీకు ప్రక్కబలంగా ఉంటాను. ఆత్మవిశ్వాసంతో నీ ప్రయత్నాలను నువ్వు చేయగలవు ''అని చెప్పాడు.

ఆ తదనంత ప్రయత్నంలో అతనికి ఉద్యోగం దొరికింది. అతను తన తండ్రికి కృతజ్ఞతలను తెలియజేసుకున్నాడు.

ఆయనలాగ ఉత్తముడైన తండ్రిలాగ ఉండటమనేది ఏమంత సులభమైన విషయం కాదు. తన కుమారునికో, కుమార్తెకో, ఎంత వయస్సు అయినప్పటికీ, ఒక తండ్రి యొక్క మార్గనిర్దేశకత్వం ఎప్పటికీ ముగియడం లేదు. ఒక అత్యుత్తమ ముందుస్తు ఉదాహరణగా, పిల్లల అవసరాలను గుర్తించే వ్యక్తిగా, చక్కని మార్గనిర్దేశకునిగా, అన్ని కలగలసిన పరిపూర్ణ తండ్రిగా ఉండేందుకు కొన్ని సూచనలు :

- పిల్లలతో తగినంత సమయాన్ని గడపండి. మీరు, కార్యాలయంలో పదోన్నతిని పొందారు, జీతం బాగా పెరిగింది, ఖరీదైన కారును కొన్నారు, సౌకర్యవంతమైన ఇంటిని నిర్మించుకున్నారు అంటూ పిల్లలకు ఇవేమీ ముఖ్యమైనవి కాదు. మీరు, వాళ్ళతో తగినంత సమయాన్ని గడుపుతున్నారా? లేదా? అనేదే వారికి అత్యంత ముఖ్యమైన విషయం. మీరు ఎంతగా బిజీగా ఉన్నప్పటికీ, పిల్లలతో తగినంత సమయాన్ని గడపండి. రాత్రిపూట కుటుంబసభ్యులందరితో కలిసిపోయి భోజనం చేయండి. సెలవురోజులలో పిల్లలతోపాటు క్రీడామైదానములో ఆడుకునేందుకు ప్రయత్నించండి. కుటుంబం కోసం సమయాన్ని కేటాయించిన ఆ సందర్భంలో వేరే ఏ ఒక్క పనిని తలపైకి ఎత్తుకోకూడదు.

- ఇద్దరు పిల్లలు ఉన్నప్పుడు, ఇద్దరికీ ప్రాధాన్యతను ఇస్తూ సమయాన్ని ఖర్చు చేయండి. ఒక్కొక్క సంవత్సరం మీ యొక్క బంధం ప్రత్యేకంగా వికసిస్తుంటుంది. కొడుకో, కూతురో, భేదభావం చూపిస్తున్నారని ఏ ఒక్కరూ భావించకూడదు. ఉద్యోగం నుంచి అలసటతో ఇంటికి చేరుకున్నప్పటికీ, దొరికిన కొన్ని నిముషాలను ఇద్దరితో సరిసమంగా గడపాలి.


- పిల్లలకు సంబంధించిన ముఖ్యమైన రోజులలో, పిల్లలతోనే గడపాలి. మీరు పిల్లలను యాత్రలకు పిలుచుకెళ్ళడానికంటే ముఖ్యమైనది, పిల్లలు పాఠశాలకు వెళ్తోన్న మొదటిరోజు, వారితోపాటు పాఠశాల వరకు వెళ్ళి రావడం. ఖరీదైన బహుమతులను కొనివ్వడంకంటే, ముఖ్యాతి ముఖ్యమైన విషయం, పాఠశాలలో క్రీడాపోటీలు జరుగుతున్నప్పుడు, ఆ యా పోటీలలో మీ పిల్లలు పాల్గొంటున్నప్పుడు, ఒక ప్రేక్షకునిగా అక్కడికి వెళ్ళి కరతాళ ధ్వనులతో వారిని ఉత్సాహపరచడం. యాత్రానుభవాలను, బహుమతులను కొన్ని రోజులలో మరచిపోవచ్చు. కానీ, 'నాన్న, ఆ సమయములో నాతోపాటే ఉన్నారు'అనే విషయం వారికి జీవితాంతం గుర్తుంటుంది.

- జీవితానికి సంబంధించిన విషయాలన్నింటినీ పిల్లలకు నేర్పించండి. చిన్నారిగా ఉన్నప్పుడు, దంతావధానాన్ని నేర్పించడం, కొంచెం పెద్దయిన తరువాత సైకిల్‌ను నడపడాన్ని నేర్పించడం, టీనేజ్ ప్రాయంలో గెడ్డం చేసుకోవాడాన్ని నేర్పించడం అంటూ పలు విషయాలు తండ్రి యొక్క బాధ్యతలే. సాధారణమైన అలవాట్లు నుంచి పెద్ద జీవిత పాఠాల వరకు వారికి మార్గదర్శిగా ఉండాలి.

- పిల్లలు తప్పులను చేస్తూ, 'ఏది సరి? ఏది తప్పు?' అనే విషయాలను నేర్చుకుంటుంటారు. వారు తప్పులను చేసినప్పుడు, ఆ యా తప్పుల నుంచి తగిన పాఠాలను నేర్పించండి. వారి యొక్క అలవాట్లలో ఏమైనా తప్పులు ఉన్నట్లయితే, వాటి నుంచి ఏవిధంగా బయటపడాలనే విషయాన్ని వారికి అవగతం చేయండి. వారిని దండించడమే తగిన పరిష్కారం కాదు. వారి మనస్సును కష్టపెట్టకుండా సరైన విషయాలను అర్థమయ్యేట్లుగా చెప్పండి. వారి యొక్క చిన్న చిన్న సాధనలను కూడ మనసారా అభినందించండి. అప్పుడే వారి యొక్క ఆత్మవిశ్వాసం బలపడుతుంటుంది. ఆ తదనంతరం వారికి ఏ సమస్య ఎదురైనప్పటికీ, మీ సలహా కోసం వస్తుంటారు.

- పిల్లలతో సంభాషణ చాలా ముఖ్యమైనది. వారు, తమ సందేహనివృత్తి కోసం, సమస్యలకు తగిన పరిష్కారాలకోసం తండ్రి దగ్గరకే పరుగులు పెడుతూ వస్తుంటారు. వారితో సంభాషిస్తూ స్పష్టతను ఏర్పరచండి. సాధారణ సమయాలలో వాళ్ళు ఏమైనా విషయాలను గురించి మాట్లాడుతున్నప్పుడు, ''ఏమిటి, ఈ సొల్లు కబుర్లు?'' అంటూ కోపగించుకోవద్దు. మీ దృష్టిలో ఏమంత ప్రధానముగాని విషయం, వారి దృష్టిలో ఒక ముఖ్యమైన విషయంగా గోచరిస్తూ ఉండవచ్చు. ఏ విషయాన్నైనాసరే... వారి యొక్క దృక్కోణం నుంచి చూడండి.

- పిల్లలు పెద్దయిన తరువాత నాన్నతో సంభాషణలు తగ్గిపోతుంటాయి. మామూలు సంభాషణల కంటే వేరే ఏవిధమైన సంభాషణలు ఉండవు. ఆవిధంగా ఉండరాదు. పిల్లలకు ఏ విషయం పట్ల ఆసక్తి ఉంటుందో, వాటిని గురించి పిల్లలతో హృదయపూర్వకంగా మాట్లాడాలి. క్రికెట్, సంగీతము, కారు అంటూ దేనిని గురించైనా సంభాషణ ఉండవచ్చు. 'నాన్న మనతో చాలా బాగా, చక్కగా మాట్లాడుతున్నారు' అంటూ వారు అవగతం చేసుకోవాలి. ●



## తండ్రిని అర్థం చేసుకునేందుకు...

ఒక్కొక్కరికి వయస్సు పైబడుతున్నకొలదీ, తమ తండ్రిని గురించిన అభిప్రాయం మారుతూ ఉంటుంది. జీవితం అనే చక్రం పూర్తిగా ఒక చుట్టు చుట్టి, మరలా ప్రారంభస్థితికి వచ్చి నిలబడటమనే జ్ఞాపకాల దొంతరలు అవి!

**4 యేళ్ళ వయస్సులో :** నాన్న అంటే నాకెంతో ఇష్టం. ఆయనే నా హీరో.

**7 యేళ్ళ వయస్సులో :** మా నాన్నగారికి తెలియని విషయం అంటూ ఏదీ లేదు.

**10 యేళ్ళ వయస్సులో :** నాన్న మంచివారే. కానీ, మాటిమాటికీ ఆయనకు కోపం వస్తుంటుంది.

**14 యేళ్ళ వయస్సులో :** నా చిన్నప్పుడు నాన్న ఎంతో ఆప్యాయంగా ఉండేవారు. ఇప్పుడు ఆవిధంగా ఉండటం లేదు.

**17 యేళ్ళ వయస్సులో :** నాన్న, ఈ కాలానికి తగినట్లుగా ఉండటం లేదు. ఇంకా పాతపంచాంగంలాగానే ఉంటున్నారు.

**20 యేళ్ళ వయస్సులో :** ఎందుకు ఈ మనిషి ఏమాత్రం సహనం లేకుండా కోపగించుకుంటున్నాడు? ఈయనతో ఒక్కొక్కరోజు నరకంలాగ ఉంటోంది.

**23 యేళ్ళ వయస్సులో :** ఈ మనిషితో అమ్మ ఎలాగ తట్టుకుంటుందో? ఈయనను నేను ఎప్పటికీ మన్నించను.

**26 యేళ్ళ వయస్సులో :** నేను ఏది చేసినా, అది తప్పు అని అంటుంటాడు. ఈయన ఎందుకు ఇలా ఉంటున్నాడు?

**30 యేళ్ళ వయస్సులో :** ఏ ఒక్క విషయంలో నాన్న అభిప్రాయాలను అంగీకరించలేకపోతున్నాను. ఆయన చేస్తుండే ఏ ఒక్కటీ నాకు నచ్చడం లేదు. ఆయనను చూస్తేనే విసుగ్గా అనిపిస్తోంది.

**35 యేళ్ళ వయస్సులో :** నా పిల్లలతో నేను సంభాలించలేకపోతున్నాను. చిన్నప్పుడు నేను కూడ ఇలాగే పంతం పట్టేనా?

**40 యేళ్ళ వయస్సులో :** నాన్న, నా తప్పులన్నింటినీ సరిదిద్ది, నన్ను చక్కగా పెంచారు. నేనే ఆయనను ఇబ్బందులకు గురిచేశాను.

**45 యేళ్ళ వయస్సులో :** నా పిల్లలను చూస్తుంటే, నాకు భయంగా ఉంటోంది. నాన్న మమ్మల్ని ఎలాగ తట్టుకున్నాడు?

**50 యేళ్ళ వయస్సులో :** నాన్న, మాకోసం ఎన్నో పథకాలను వేసి చక్కగా అమలుపరిచారు. ఎన్నో కష్టాలను భరిస్తూ మేము అడిగినవన్నీ అందించారు. ఆయన మాతో ప్రవర్తించినవిధంగా, నేను మా పిల్లలతో ప్రవర్తించలేకపోతున్నాను.

**60 యేళ్ళకు పైబడి :** నాన్న అంటే నాకెంతో ఇష్టం. ఆయనే నా హీరో.



## మారని దృశ్యం!

**ఐదేళ్ల ప్రాయములో కుమారుడు :** నాన్నా, ఎప్పుడొస్తారు?

**తండ్రి :** సాయంత్రం ఆరు గంటలకు వస్తాను. బయటకు వెళదాం.


**కుమారుడు :** ఎప్పుడూ ఇలాగే చెబుతుంటారు.కానీ,ఎప్పుడూమీరుతొందరగా రావడం లేదు.

**ఆ కుమారునికి 30 యేళ్ళు దాటినప్పుడు తండ్రి :** నాకు ఇంట్లో బోరుగా అనిపిస్తోందిరా!

**కుమారుడు :** సాయంత్రం త్వరగా వస్తాను. బయటకు తీసుకెళతాను.

**తండ్రి :** ఎప్పుడూ ఇలాగే చెబుతుంటావు. కానీ, ఎప్పుడు కూడ ఇంటికి త్వరగా రానేరావు.





## నాకు నచ్చుతుంది!

ఒక బాలుడు ఇంట్లో చదువుకుంటున్నాడు. ఉద్యోగాలకు వెళ్ళిన తల్లిదండ్రులు ఇంటికి చేరుకున్నారు. తల్లి త్వరత్వరగా వంటను ముగించింది. అందరూ భోంచేసేందుకు కూర్చున్నారు. నాన్నకు మాడిన రొట్టెను అమ్మ వడ్డించడాన్ని ఆ బాలుడు చూశాడు. నాన్న ఏమీ మాట్లాడకుండా తిన్నాడు. ఆ బాలుని తల్లి, రొట్టె మాడిపోయినందుకు వేదనపడింది. అందుకు ఆ తండ్రి, ''నేను మాడిన రొట్టెను ఇష్టంగా తింటాను''అని చెప్పాడు.

రాత్రిపూట నిద్రపోయేందుకు ముందు, తండ్రి దగ్గరకు చేరుకున్న ఆ బాలుడు, ''నాన్నా! మీకు నిజంగా మాడిన రొట్టె అంటే అంత ఇష్టమా?''అంటూ ఆశ్చర్యంతో అడిగాడు. కాసేపు మౌనంగానున్న ఆ తండ్రి, ''బాబూ! మీ అమ్మ రోజూ ఉద్యోగానికి వెళ్ళి వచ్చి, ఇంట్లోనూ మనకోసం కష్టపడుతోంది. పాపం, ఈరోజు బాగా అలసిపోయినట్లుంది, అందుకే రొట్టె మాడిపోవడాన్ని తను చూడలేకపోయింది. అందుకే రొట్టె మాడిపోయింది. ఒక మాడిపోయిన రొట్టె ఎవ్వరినీ గాయపరుచదు. కానీ, కఠినమైన మాటలు మనస్సును గాయపరుస్తుంటాయి. ఆవిధంగా ఏ ఒక్కరి మనస్సును గాయపరుచకుండా ఉండటం కుటుంబానికి మంచిది''అని చెప్పాడు. తండ్రి మాటలు ఆ బాలుని మనస్సులో బలంగా నాటుకుపోయాయి.



## మాటలు అందించే రుచి!



హాల్లో కూర్చున్న తండ్రి పుస్తకాన్ని చదువుతుండగా, ఆయనకు ఎదురుగానున్న సోఫాలో కూర్చున్న కుమారుడు చరవాణిలో దేనినో చూస్తూవున్నాడు. రెండు గంటలు గడిచిపోయాయి. ఇద్దరూ ప్రక్కప్రక్కనే ఉన్నప్పటికీ, ఒక్కమాట కూడ మాట్లాడుకోలేదనే విషయం ఆ కుమారునికి అర్థమయ్యింది. వెంటనే తండ్రివైపు చూస్తూ, ''సారీ''అని చెప్పాడు. ఆ మాటను విన్న తండ్రి నవ్వుతూ, ''మసాలాదోసె రుచిగా ఉన్నట్లయితే, దానితోపాటు నంజుకునేందుకు చట్నీ అవసరం లేదు. ప్రక్కప్రక్కనే ఉన్నప్పుడు సంతోషంగా అనిపించినట్లయితే, మాటలే అవసరం లేదు''అంటూ బదులిచ్చాడు.

## తండ్రీ పిల్లలూ!

➲ కొంతమంది పిల్లలకు 25 సంవత్సరాలపాటు తండ్రి సంపాదనతోనే జీవించామనే విషయం గుర్తుకు ఉండటం లేదు. అయితే ఆయన 15 సంవత్సరాలపాటు మన సంపాదనతో జీవిస్తున్నాడనే విషయం చక్కగా గుర్తు ఉంటోంది.

➲ ఒక తండ్రి పదిమంది పిల్లలను చక్కగా చూసుకుంటుంటాడు. అయితే పదిమంది పిల్లలు ఒక తండ్రిని చక్కగా చూసుకుంటారనే విషయాన్ని గురించి రూఢీగా చెప్పేందుకు కుదరదు.



## ఇప్పటివరకు ఇవ్వనిది!

ఒక కుమారుడు, ఉద్యోగంలో చేరగానే తన తండ్రితో, ''నాకు తప్పకుండా అందాల్సిన ఒక విషయాన్ని, ఇప్పటివరకు మీరు ఇవ్వలేకపోవడం అంటూ ఏదైనా ఒకటి మీకు ఇంకా గుర్తు ఉన్నదా?''అని ప్రశ్నించాడు.

ఆ తండ్రి చిరునవ్వులను చిందిస్తూ, ''దానిని ఇప్పుడు నీకు ఇస్తాను''అంటూ తన కుమారుని చెంపపై చేత్తో చిన్నగా కొట్టాడు. తద్వారా తను చేసిన తప్పులకు, తనను దండించకుండా, నాన్న సహనంతోనున్న విషయాన్ని ఆ కుమారుడు అర్థం చేసుకున్నాడు.





# బుజ్జగించే నాన్న... నిరాకరించే నాన్న...

పాఠశాలలో తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. అర్ధసంవత్సర పరీక్షలు ముగిసినందు వలన, అందుకు సంబంధించిన ర్యాంకు కార్డును తల్లిదండ్రులకు అందించి, పిల్లల యొక్క చదువును గురించి ఉపాధ్యాయులు వివరిస్తుండే సమావేశం. తండ్రితోపాటు వచ్చిన అరుణ్ ఆందోళనతో ఉన్నాడు. సాధారణంగా ఇటువంటి సమావేశాలకు అరుణ్ చాలా సంతోషంగా వస్తుంటాడు. తరగతిలో ఎప్పుడూ మొదటిర్యాంకును పొందుతుండే అరుణ్‌ను ఉపాధ్యాయులందరూ పొగడుతుంటారు. ఆ మాటలను వింటోన్న తండ్రి వదనంలోని సంతోషాన్ని చూసిన అరుణ్‌కు గొప్పగా అనిపిస్తుండేది. పాఠశాల నుంచి నేరుగా ఐస్‌క్రీం పార్లర్‌కు తీసుకెళుతుండే నాన్న, బటర్‌స్కాచ్ ఐస్‌క్రీమ్‌ను కొనిస్తుంటాడు.

అయితే, ఇప్పటి పరిస్థితులు వేరువిధం. 12 వ తరగతి చదువుతున్న అతను ఒకేసారి తన తరగతి పరీక్షల కోసం చదువుతున్నప్పుడు, ఐ.ఐ.టి ప్రవేశ పరీక్షల కోసం కూడ చదువుతున్నాడు. ఐ.ఐ.టి అవకాశం కోసం ప్రతిరోజూ ఎన్నోగంటలపాటు చదవడం, మాదిరి పరీక్షలను వ్రాయడం అంటూ ఉండటం వలన తరగతి పరీక్షలకు సంబంధించి ఏమంత శ్రద్ధను చూపించలేకపోయాడు. సాధారణంగా మొదటి ర్యాంకును పొందుతుండే అతను, ఈసారి 20 వ ర్యాంకును పొందడం జరిగింది. ఈ విషయం అతని తోటి విద్యార్థినీవిద్యార్థులకు తరగతి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఆశ్చర్యం.

అతను ఎదుర్కొంటుండే ఇబ్బందులను, ఒత్తిళ్ళను, అతని యొక్క సమస్యలను గురించి తండ్రికి తెలిసే అవకాశం లేదు. విక్రయప్రతినిధిగా ఉద్యోగం చేస్తోన్న తండ్రి, వారం పర్యంతం ఎక్కడికెక్కడికో పయనిస్తుంటాడు. రాత్రిపూట చాలా ఆలస్యంగా ఇంటికి చేరుకుంటుంటాడు. ఉదయాన్నే ఆలస్యంగానే నిద్ర లేస్తుంటాడు. ఆయన వచ్చేంతలోపు అరుణ్ నిద్రపోతాడు. అరుణ్ రాత్రిపూట తొమ్మిదిగంటలకే నిద్రపోయి, ప్రాతఃకాలాన్నే నాలుగు గంటలకే నిద్ర లేచి చదవడాన్ని అలవాటు చేసుకున్నాడు. ఆవిధంగా చదవడం అతనికి సౌకర్యవంతంగా అనిపిస్తుంటుంది. అరుణ్ ఈవిధంగా చదవడం కూడ అతని తండ్రికి తెలిసే అవకాశం లేదు. ర్యాంకు కార్డును చూడగానే నాన్న ఏమంటారోనని అరుణ్ భయపడ్డాడు.

అరుణ్‌ను, అతని తండ్రిని చూడగానే తరగతి ఉపాధ్యాయిని తన కుర్చీలోనుంచి లేచి నిలబడింది. ‘‘అరుణ్, ఇంతకు ముందులాగ లేడు, తనకు చదువుపట్ల శ్రద్ధ తగ్గింది. ఎప్పుడూ మొదటిర్యాంకును పొందుతుండే స్టూడెంట్, ఇప్పుడు 20 వ ర్యాంకు. లెక్కల్లో చాలామంది సెంటమ్‌ను పొందారు. తను 60 మార్కులనే పొందాడు. వేదనగా అనిపిస్తోంది. తను ఈవిధంగా మారిపోతాడని స్కూల్లో ఏ ఒక్కరూ భావించలేదు. ఇంకొక మూడునెలలలో పబ్లిక్ ఎగ్జామ్స్. అందులో ఫెయిలై, స్కూలుకు చెడ్డపేరును తీసుకొస్తాడేమోనని భయంగా ఉంది. తనను చక్కగా చదవమని చెప్పండి’’అని చెప్పింది ఉపాధ్యాయిని.

అక్కడకు వచ్చిన పలువురు తల్లిదండ్రులు, పిల్లలు, అరుణ్‌వైపు వేదనతో చూశారు. ఆ తండ్రి తల త్రిప్పి అరుణ్‌వైపు చూశాడు. అరుణ్ తల దించుకున్నాడు. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థినీవిద్యార్థులు, వారి తల్లిదండ్రుల ముందు నాన్న తనను తిడతాడేమోనని అరుణ్ భయపడ్డాడు. కానీ, ఆ తండ్రి అరుణ్ తలను నిమురుతూ, ''ఆందోళన పడకండి టీచర్. తను కష్టపడి చదువుతున్నాడు. నాకు ఆ విషయం తెలుసు. ఖచ్చితముగా తను ఈ స్కూల్‌కు గౌరవాన్ని అందిస్తాడు''అని చెప్పాడు.

ఈవిధమైన జవాబును ఎదురుచూడని ఉపాధ్యాయిని ఏమరుపాటును పొందింది. మౌనంగా అరుణ్ ర్యాంకు కార్డును అందించింది. తండ్రి అరుణ్ భుజంపై చేయిని వేసి, బయటకు పిలుచుకుని వచ్చి, ''బటర్ స్కాచ్ ఐస్‌క్రీం తిందాం, రా''అని చెప్పి, దుకాణానికి తీసుకెళ్ళాడు. చదువును గురించి ఏ ఒక్క ప్రశ్నను అడగలేదు. ఐస్‌క్రీమ్‌ను తింటున్నప్పుడు అరుణ్ కళ్ళల్లో కన్నీరు.

అరుణ్ ముందరికంటే, పిచ్చిపట్టినట్లుగా చదివాడు. ఆ తరువాత పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులతో పాస్ అయ్యాడు. అంతకంటే ముఖ్యంగా ఐ.ఐ.టి ప్రవేశపరీక్షలో మంచి ర్యాంకును పొందాడు. భారతదేశంలోని ఓ ప్రముఖ ఐ.ఐ.టి కళాశాలలో చదువుకునేందుకు అరుణ్‌కు అవకాశం దొరికింది. ''బటర్‌స్కాచ్‌ను కొనివ్వండి నాన్నా'' అంటూ తండ్రిని అడిగాడు. ఈసారి ఐస్‌క్రీమ్‌ను తింటున్నప్పుడు ఆ తండ్రి కళ్ళల్లో ఆనందభాష్పాలు.

ఖండిస్తూ పెంచితేనే పిల్లలు క్రమశిక్షణతో పెరుగుతారని పలువురు తల్లిదండ్రులు భావిస్తుంటారు. అదేవిధంగా తాము ఆవిధంగా పిల్లల చర్యలను ఖండించడం న్యాయసమ్మతమేనని భావిస్తుంటారు. అందుకు అనుగుణంగా కొంతమంది 'బుజ్జగిస్తూ పిల్లలను చెడగొట్టకండి'అని చెబుతుంటారు. బుజ్జగింపు, నిరాకరణను ఏవిధంగా అందించాలి?



- క్రమశిక్షణతో ఖచ్చితంగా పెంచడమనేది కేవలం నిరాకరణ మాత్రమే కాదు. పిల్లలు తప్పులు చేసినప్పుడు దండించినట్లుగానే, వారు మంచిని చేసినప్పుడు, పొగడుతూ బహుమతులను అందించాలి. ఒకసారి దండించినట్లయితే, మూడు మంచి విషయాలనైనా వెదికి పట్టుకుని అభినందించాలి. అప్పుడప్పుడు అభినందిస్తున్నప్పుడు, పిల్లలు మంచి విషయాలను చేస్తూ, తప్పులను చేయరు.
- మంచి విషయాలను చేసినప్పుడు, బహుమతులను అందించడం సరైన పద్ధతే. అయితే పిల్లలు కోరుకుంటుండే బొమ్మలు, చాక్లెట్లు, దుస్తులు అంటూ ఇవన్నీ ఏదో ఒక మంచిని చేస్తేనే లభిస్తాయనే పరిస్థితిని కల్పించవద్దు. సహజంగా పిల్లలు ఇష్టపడుతుండే వాటిని కొనివ్వండి. మంచిని చేసినప్పుడు అదనంగా ఇంకొకటి అందివ్వండి. కానీ, ఇంటిపనులను చేయడం, బొమ్మలతో ఆడుకున్న తదనంతరం, ఆ యా బొమ్మలను వారు చక్కగా సర్దిపెట్టినప్పుడు వారికి బహుమతులను అందించవద్దు. ఈ పనులను చేయడం వలన వారు, మీకు చేస్తోన్న సాయం అనే భావన వారి మనస్సులలో తలెత్తుతుంటుంది.
- తప్పులు చేసినప్పుడు దండించండి. కానీ, ఆ దండన - దెబ్బలు, వాతలు అంటూ క్రూరమైన పాఠంలాగ ఉండకూడదు. తత్ఫలితంగా పిల్లలకు శారీరక గాయాలతోపాటు మానసికపరమైన గాయాలు కూడ ఏర్పడుతుంటాయి. ఆ తరువాత పిల్లలు మీనుంచి దూరంగా జరిగిపోతుంటారు. మీపట్ల వారి మనస్సులలోనున్న గౌరవ మర్యాదలు మాయమైపోతుంటాయి. జీవితపర్యంతం ఆ వేదన వారిని వెంటాడుతుంటుంది.
- పిల్లల చేష్టలు కోపాన్ని రేకెత్తించినప్పటికీ, వారిని కఠిన పదజాలంతో తిట్టకూడదు. కొంచెం గొంతు పెంచి మాట్లాడితేనే పిల్లలు భయపడుతుంటారు. 'నువ్వు తప్పు చేస్తే, ఈరోజంతా నీతో మాట్లాడను', 'ఈరోజు బయటకు వెళ్ళి ఆడుకునేందుకు నీకు అనుమతి ఇవ్వడం లేదు'వంటి సున్నితమైన దండనలు ద్వారా వారికి తప్పులను అవగతం చేయండి.
- దండించడమో, బహుమతులను అందించడమో, ఏదైనా సరే వరుసగా చేయండి. కొన్నికొన్నిసమయాలలో పట్టించుకోకుండా ఉండిపోవడం, బిజీగా ఉండటం వలన ఆ విషయాలను పట్టించుకోకుండా వదిలేయడం అంటూ ఉండిపోకూడదు. 'మంచి చేస్తే నాన్న పొగడుతారు, చెడు చేస్తే దండిస్తారు'అనే భావన నిత్యమూ వాళ్ళ మనస్సులలో ఉంటుండాలి. ఆ భావనే వారి చేత మంచి పనులను చేయిస్తూ, చెడు పనులు చేయకుండా అడ్డుకుంటుంటుంది. తద్వారా వారు జీవితంలో ఎటువంటి తప్పులను చేయరు.

# ఆయనే మొదటి హీరో!

ఒక్కొక్క చిన్నారికి, మొట్టమొదటి హీరో, తన తండ్రిగానే ఉండేందుకు కుదురుతుంది. పలువురు తండ్రులు, ఏవిధంగా జీవించాలనే విషయానికి సంబంధించిన ఉదాహరణగా ఉంటున్నారు. కొంతమంది ఏవిధంగా జీవించకూడదనే విషయానికి ఉదాహరణగా ఉంటున్నారు. తండ్రులు ఏవిధంగా ముందస్తు ఉదాహరణలుగా మారుతున్నారనే విషయాన్ని 'నా వెంట వస్తుండే చిన్నారి'అనే కవిత చాలా చక్కగా విశదీకరిస్తోంది.

'నేను జాగ్రత్తగా ఉండాలని అనుకుంటున్నాను, ఒక చిన్నారి నా వెనుకే వస్తున్నాడు. నీతినియమాలను పాటించని ధైర్యం నాకు లేదు, తను కూడ ఆ మార్గంలోనే పయనిస్తాడనే భయమే అందువెనుకనున్న కారణం. తన దృష్టి నుంచి నేను ఏమాత్రం తప్పుకునేందుకు కుదరదు, నేను చేసే పనులను చూస్తూ, తను కూడ ఆ యా ప్రయత్నాలను చేస్తుంటాడు. నాలాగానే మారిపోతానంటూ తను అప్పుడప్పుడు చెబుతూ ఉంటాడు. తన భవిష్యత్తు కోసం నేనిప్పుడు ఒక సన్మార్గాన్ని రూపొందిస్తున్నాను, నా వెనుకే వస్తోన్న ఆ చిన్నారికోసం!'అంటూ ఆ కవిత యొక్క అర్థం.

తన కుమారుడు ఒక సాధకునిగా మారాలని హితోపదేశాలను చేస్తుండే తండ్రికంటే, జీవితంలో ఎదురవుతుండే ఒక్కొక్క శోధనను సాధనగా మార్చివేసి, జీవిస్తుండే తండ్రే అత్యుత్తమ ముందుస్తు ఉదాహరణగా ఉంటున్నాడు.



# చిన్న చిన్న త్యాగాలు!

పెద్ద పెద్ద విషయాలను వదిలేయడమే త్యాగం అని అంటుంటాము. కానీ, నాన్న చేస్తుండే వందలకొలదీ చిన్న చిన్న త్యాగాలను కూడ ఏమాత్రం తక్కువగా భావించకూడదు.

❖ బయట నుంచి ఇంటికి చేరుకోగానే నాన్న అడుగుతూ ఉండే మొట్టమొదటి ప్రశ్న, ''వాళ్ళు తిన్నారా?''అంటూ పిల్లలను గురించినదే! పిల్లలకు ఇష్టమైన ఆహారాన్ని అమ్మ వండినప్పుడు, పిల్లలు ఎక్కువగా తింటే బాగుంటుందని అనుకుంటూ, తను తక్కువగా తింటుంటాడు.

❖ తనకు అనారోగ్యముగా ఉన్నప్పటికీ కార్యాలయానికి వెళ్తుంటాడు. అయితే, పిల్లలకు ఏదైనా అనారోగ్య సమస్య ఎదురైతే, ఆందోళనతో సెలవుపెట్టి, ఉరుకులు పరుగులతో ఆసుపత్రికి తీసుకెళుతుంటాడు.

❖ తన దుస్తులు పాతబడి, రంగులు పోయినప్పటికీ ఏమాత్రం కలత చెందడు. కానీ, పిల్లలకు అప్పుడప్పుడు నూతన వస్త్రాలను కొనివ్వడాన్ని ఏమాత్రం మరచిపోవడమనేది జరుగదు. ఆ విషయంలో అత్యంత శ్రద్ధతో ఉంటుంటాడు.

❖ తన దగ్గర తగినంత డబ్బులు లేకపోయినప్పటికీ, పిల్లలకు మంచి విద్యను కల్పించాలని భావిస్తుంటాడు. వారి యొక్క విద్యే, ఆయన ప్రధాన లక్ష్యంగా ఉంటుంటుంది.



## ఏమాత్రం లభించనిదానిని అందించాడు!

ఆయనకు ఆంగ్లం చదవడం కూడ తెలియదు. అయితే, తన కుమారుడు విదేశాలలో ఉద్యోగాన్ని పొందాలనే ఆశతో ఇంగ్లీషు మీడియం పాఠశాలలో చేర్పించాడు. తన పిల్లలు ఏ.సి. గదులలో నిద్రించాలనే కోరికతో, రోజంతా ఎండలలో తిరుగాడుతూ కృషి చేశాడు. బటన్లపై సంఖ్యలు కనబడక పోయినప్పటికీ, ఒక సాధారణ చరవాణి పరికరాన్ని ఉపయోగిస్తుండే అతను, కళాశాలలో చేరిన తన కుమారునికి మొట్ట మొదటగా లేటెస్ట్ మోడలైన ఒక స్మార్ట్‌ఫోన్‌ను కొనిచ్చాడు. సొంతరాష్ట్రం హద్దులు దాటని అతను, తన పిల్లలను విదేశాలలో చదివించాడు. తనకు ఏమీ లభించకపోయినప్పటికీ, తన పిల్లలకు ఎటువంటి లోపం లేకుండా చూసుకున్నాడు. నాన్నలు ఎప్పుడూ ఇలాగే ఉంటుంటారు! వారి త్యాగం సరిగ్గా వ్యక్తీకరించబడటం లేదన్నది నిజం!



## నాన్న హితోపదేశాలు!

❖ "నాన్నా, ఈ ఉద్యోగం కోసం జరిపే పరీక్షలో నేను ఓడిపోతానేమోనని భయంగా ఉంది. చదవాలంటే చాలా కష్టంగా ఉంది. నేను అన్నింటినీ పోగొట్టుకుంటున్నాను" అంటూ శోకతప్త హృదయముతో చెప్పాడు కుమారుడు. "అంటే, నువ్వొక ఖాళీ పాత్రలాగ ఉంటున్నావా?" అని ప్రశ్నించాడు తండ్రి. "అవును, పాత్ర ఖాళీగా, నల్లగా ఉంది" అని అన్నాడు కుమారుడు. "నువ్వు అనుకుంటే, అందులో దేనినైనా నింపేయవచ్చు. అందులో విజ్ఞానాన్ని, వెలుగుతో నింపడానికి ప్రయత్నించు" అని చెప్పాడు తండ్రి. ఆ తండ్రి ప్రోత్సాహంతో చక్కగా చదివి, పరీక్షలో ఉత్తీర్ణుడై, ఉద్యోగాన్ని పొందాడు.

❖ ఆ తరువాత అదేవిధమైన సందిగ్ధతతో వచ్చాడు కుమారుడు. "నాన్నా, నాకు రెండు ఉద్యోగాలు లభిస్తాయి. దేనిలో చేరాలనే విషయంలో గందరగోళం" అని చెప్పాడు. ఆ తండ్రి, "రెండింటిలో తేడా ఏమిటో చెప్పు?" అని అడిగాడు. "మొదటి ఉద్యోగంలో చాలా పని. ఎంతోమంది అనుభవశాలురు ఉన్నారు. అందువల్ల అక్కడ పదోన్నతి ఆలస్యమవుతుంది. రెండవ ఉద్యోగంలో పని తక్కువ. అనుభవజ్ఞుల సంఖ్య తక్కువ. త్వరగా పదోన్నతి లభిస్తుంది" అంటూ వివరించాడు. కొడుకు సమస్యను విన్న తండ్రి, "ఏమంతగా అనుభవజ్ఞులు లేని పరిస్థితులు, నిన్ను సోమరిపోతులాగ మార్చేస్తుంటాయి. అనుభవజ్ఞుల మధ్య ఉంటే మంచిది. కొత్త విషయాలను నేర్చుకుని, నిత్యనూతనంగా ఉండేందుకు ప్రయత్నించు. నీకు పదోన్నతి ఖచ్చితంగా లభిస్తుంది" అని వివరించాడు.

## నాన్న చెప్పిన అబద్ధాలు!

తన తండ్రిని గురించి ఒక కుమారుని ఫిర్యాదు. ఇది చాలా మంది నాన్నలకు సరిపోలుతుంటుంది.

❖ నా చిన్నప్పట్నుంచి చూస్తున్నాను. నాన్న చాలా అబద్ధాలు చెబుతారు. దాదాపు అన్నింటిని గురించి ఆయన చెబుతుండే విషయాలన్నీఅబద్ధాలే.

❖ మాకు కావలసినవన్నీ ఉన్నట్లుగా అబద్ధాలు చెబుతారు. అయితే ఎలాగైనా కొనిస్తారు.

❖ మా అవసరాలన్నింటికీ తగినంత డబ్బులు తన దగ్గర ఉన్నట్లుగా అబద్ధం చెబుతారు. అయితే ఎలాగైనాసరే, కావలసిన డబ్బులను అందుస్తుంటారు.

❖ మమ్మల్ని ఏదైనా భోజనశాలకు పిలుచుకుని వెళ్ళినప్పుడు, తనకు ఆకలిగా లేదని అబద్ధం చెప్పి, తినకుండా ఉంటుంటాడు. తనకు నీరసంగానే అనిపించడం లేదని అబద్ధం చెబుతారు.

❖ ఎండలలో, చెమట్లు కార్చుతూ కృషి చేస్తున్నప్పటికీ, చేసే పని ఎంత కష్టంగా అనిపించినప్పటికీ, 'నేను చేసే పని సూపర్ పని' అంటూ అబద్ధం చెబుతారు.

❖ ఎన్నో సమస్యలను ఎదుర్కొని, వేదనాభరితులై పోతున్నప్పటికీ, ముఖంలో అబద్ధపు చిరునవ్వులను చిందిస్తూ, తను ఎంతో సంతోషంగా ఉన్నట్లుగా నమ్మింపజేస్తుంటారు. మా సంతోషానందాలకోసం అందుకు తగిన అబద్ధాలను చెబుతూ తన సంతోషాన్ని కోల్పోయిన వ్యక్తి నాన్న!



# రోల్‌మోడల్ నాన్న!

➲ ప్రాతఃకాలాన్నే రైలు నుంచి తన కుమారునితోపాటు తండ్రి, స్టేషన్ నుంచి బయటకు వచ్చాడు. అక్కడ చాలామంది ఆటోవాళ్ళు వేచియున్నారు. వస్తోన్న ప్రయాణీకుల వెంటపడుతున్నారు. తండ్రి ప్రశాంతంగా తనను మొదటి ఆటోడ్రైవర్ దగ్గరకు పిలుచుకుని వెళ్ళాడు. ఎటువంటి బేరసారాలు మాట్లాడలేదు. తండ్రి, కుమారుని చేతులలోనున్న పెట్టెలను తీసుకున్న ఆటోడ్రైవర్, వాటిని ఆటో వెనుక వైపు పెట్టాడు. ఎక్కడికి వెళ్ళాలనే విషయాన్ని నాన్న చెప్పడంతో, ఆటో బయలుదేరింది.

అదే రైల్వేస్టేషన్‌లో ఇంకొక తండ్రి. తన కుమారునితోపాటు వచ్చాడు. చుట్టుముడుతోన్న ఆటోడ్రైవర్స్‌ను దాటుకుని వస్తున్నాడు. అక్కడున్న ప్రీరెయిడ్ ఆటోస్టాండ్‌కు చేరుకున్నాడు. ముందుగానే డబ్బులను చెల్లించి, ప్రీరెయిడ్ ఆటోను అందుకునేందుకు కౌంటర్ దగ్గరకెళ్ళి ఆటోకు డబ్బులను చెల్లించాడు. అతనికోసం కేటాయించ బడిన ఆటో వచ్చింది. వీరు ఎక్కగానే ఆటో బయలుదేరింది. న్యాయ మైన రుసుమును చెల్లించి ఆయన ఇంటికి చేరుకున్నాడు.

ఇద్దరు నాన్నలు తమ పిల్లలకు జీవితపాఠాలను నేర్పిస్తున్నారు. డబ్బులను అలక్ష్యంగా ఖర్చు పెట్టడాన్ని మొదటి తండ్రి నేర్పిస్తున్నాడు. ఎలా డబ్బును ఆదా చేయవచ్చుననే విషయాన్ని రెండవ తండ్రి నేర్పిస్తున్నాడు. డబ్బు అలక్ష్యంగా ఖర్చు చేస్తుండేవారే ధనవంతులు కాదు, ఆ డబ్బులను సరిగ్గా ఖర్చు చేసేవారే గొప్ప ధనవంతులు.

➲ రద్దీ అధికంగా ఉంటుండే ఉదయాన, తన పిల్లలను పాఠశాలలో వదిలేందుకు వాహనాన్ని నడుపుకుంటూ వెళ్తున్నాడు ఆ తండ్రి. ఇంటి నుంచి బయలుదేరడమే ఆలస్యమయ్యింది. అందు వలన వాహనాన్ని వేగముగా నడుపుతున్నాడు. సిగ్నల్‌లో ఎర్రదీపం వెలుగుతుండటాన్ని కూడ పట్టించుకోకుండా ట్రాఫిక్ రూల్స్‌ను అధిగమిస్తూ ముందుకెళ్ళాడు. పిల్లలు భయపడుతుండటాన్ని కూడ అతను పట్టించుకోలేదు.

రెండవ తండ్రి, కుమారుడిని సముద్రతీరానికి పిలుచుకుని వెళ్ళి ఇంటికి తిరుగుపయనమయ్యాడు. సెలవురోజులలో రాత్రి సమయం కావడం వలన రహదారిలో ఏమంతగా ట్రాఫిక్ రద్దీ లేదు. ఒక సిగ్నల్లో ఎరుపుదీపం వెలిగింది. పచ్చదీపం వెలుగుతోన్న రహదారిలో ఒక్క వాహనం లేదు. అక్కడ ట్రాఫిక్ పోలీసులు కూడ లేరు. అయినప్ప టికీ ఆయన పచ్చదీపం వెలిగేంతవరకు వేచియుండి, వాహనాన్ని ముందుకు నడిపించాడు.

మొదటి తండ్రి అలక్ష్యాన్ని, అజాగ్రత్తలను నేర్పిస్తున్నాడు. ఎవ్వరి పర్యవేక్షణ లేకపోయినప్పటికీ విధులను పాటించి, ఋజువర్తనతో ఉండాలని రెండవ తండ్రి నేర్పిస్తున్నాడు.

పిల్లలకు తండ్రే రోల్‌మోడల్. పిల్లలు ఏవిధంగా పెరగాలని అను కుంటున్నారో, తండ్రీ ఆవిధంగానే ఉండేందుకు ప్రయత్నించాలి. అందుకోసం ఏమేమి చేయాలి?

➲ చెప్పేది ఒకటి, చేసేది ఒకటిగా ఉండకూడదు. పిల్లలకు ఎటువంటి హితబోధనలను చేస్తుంటారో, ఆవిధంగానే మీరూ ఉండేందుకు ప్రయత్నించాలి. పిల్లలు పరుషపదజాలాన్ని ఉపయోగించకుండా, కోపావేశంతో ఎవ్వరినీ తిట్టకుండా, ఎవ్వరితో తగాదాలు పడకుండా పెరగాలని ఆశపడుతుండే తండ్రి, అటువంటి గుణగణాలనే కలిగివుండాలి. ఏమాత్రం పరిచయంలేని సాధారణవ్యక్తులతో కూడ మీ పిల్లలు కరుణతో, మర్యాదగా ప్రవర్తించాలని మీరు కోరుకున్నట్లయితే, మీరు కూడ ఆవిధంగానే ఉండాలి. ఎటువంటి చెడు అలవాట్లకు బానిసగా మారని తండ్రిని చూస్తూనే, పిల్లలు కూడ ఆవిధంగానే పెరుగుతుంటారు. పిల్లలు ఈవిధంగా తండ్రి నుంచి స్ఫూర్తిని పొందుతూ, ఆ యా విషయాలను పాటించేందుకు ప్రయత్నిస్తారు.

➲ కుటుంబసభ్యులను, బంధువర్గాన్ని ఆప్యాయతానురాగాలతో తండ్రి ఆదరిస్తుండటాన్ని చూస్తోన్న పిల్లలు కూడ అదేవిధంగా ప్రవర్తిస్తుంటారు. తల్లిదండ్రులను గౌరవించడం, జీవిత సహచరిని ప్రేమానురాగాలతో గౌరవిస్తూ, ఇంటిపనులలో సాయపడుతుండటం, బంధువర్గాన్ని గురించి పరోక్షంగా తప్పుడు మాటలను మాట్లాడకుండా ఉండటం, స్నేహితులు చేస్తుండే మంచి పనులను పొగడుతుండటం అంటూ ప్రవర్తిస్తుండే తండ్రిని చూస్తూ పెరుగుతుండే పిల్లలు, ఆ విధంగానే అటువంటి గుణగణాలతోనే ఉంటుంటారు. ఎటువంటి చెడు లక్షణాలను కలిగిన వ్యక్తిలోనైనా, ఒకే ఒక మంచి లక్షణాన్నైనా



కనిపెట్టి పొగడుతుండే నాన్న, తన పిల్లలకు అత్యుత్తమ రోల్‌మోడల్‌గా మారిపోతుంటాడు. ఎదురుగా ఒకవిధముగా, వెనుక ఒకవిధముగా మాట్లాడుతూ వుండే తండ్రులు, తమ పిల్లలను సందిగ్ధతలతో, మానసిక ఒత్తిళ్ళతో నానా రకాలైన ఇబ్బందులు పెడుతుంటారు. పిల్లల కోసం ఆ యా తండ్రులు తమ ప్రవర్తనను మార్చుకునేందుకు తగిన ప్రయత్నాలను చేయాలి. పిల్లలకు రోల్‌మోడల్‌గా ఉండాలి.



➲ మీరు తప్పు చేసినట్లయితే, దానిని ఒప్పుకుని, ఎటువంటి సందిగ్ధత లేకుండా క్షమించమని అడగండి. పిల్లలను బయటకు పిలుచుకెళతానని చెప్పి, సరైన సమయానికి రాకపోయినప్పుడు, వారు అడిగినవాటిని కొనివ్వలేకపోయినప్పుడు, వారికి మీ కష్టాన్ని తెలియజేసి క్షమించమని అడగండి. తప్పు చేసినప్పుడు మన్నించమని అడిగే లక్షణం వారికి అలవడుతుంటుంది. తప్పులను సరిదిద్దుకోవడం ఎలాగ అనే విషయాన్ని వారికి నేర్పించండి. ఒక్కొక్కసారి సరైన పనులను చేసేందుకు తగిన ప్రయత్నాలను చేస్తుంటారు.

➲ మీరు కార్యాలయానికి వెళ్ళి కష్టపడి చేస్తుండే పనులను గురించి పిల్లలకు తెలిసే అవకాశం ఉండదు. అయితే ఇంట్లో ఏమి చేస్తున్నారనే విషయాన్ని పిల్లలు పరిశీలిస్తుంటారు. ఇంటిపనులను చేయడమనేది భార్య యొక్క డ్యూటీ అని భావించకుండా, ఇంటిని శుభ్రం చేయడం పనిమనిషి యొక్క డ్యూటీ అని భావించకుండా, తండ్రి ఆ యా పనులలో తగిన సాయాన్ని చేస్తుండటాన్ని పిల్లలు చూస్తుంటారు. అమ్మ చేయాల్సిన పనులను, నాన్న కూడ చేస్తూ, అమ్మను సంతోషపెడుతున్నాడనే విషయాన్ని కళ్ళారా చూసిన పిల్లలు, తాము కూడ ఆ యా పనులను చేసేందుకు ముందుకొస్తుంటారు. ఈవిధంగా పిల్లలకు మీ యొక్క కార్యాచరణ ద్వారా మంచి పద్ధతులను నేర్పించేందుకు ప్రయత్నించాలి. ఈ విషయంలో ఏమాత్రం వెనుకడుగు వేయరాదు.

➲ ఎవరి దగ్గర మనకు తగిన గౌరవమర్యాదలకోసం అభ్యర్థించకూడదు. మన పనులను చూస్తూ వారంతటకు వారే అందిస్తుండేదే మర్యాద. తండ్రి కాబట్టి, పిల్లలు తప్పకుండా గౌరవమర్యాదలను చూపించాలనే నిబంధనలు లేవు. పిల్లలు గౌరవప్రదంగా చూసేందుకు తండ్రి యొక్క పనులు ఋజువర్తనతో, నిజాయితీగా ఖచ్చితంగా ఉండాలి. ఆవిధంగానే ఉన్నప్పుడే, పిల్లలు తండ్రిని అనుసరించేందుకు తగిన ఆసక్తిని చూపిస్తుంటారు.

➲ లైట్‌హౌస్ అనేది సముద్రంలో దూరంగా నున్న నౌకలకు దారి చూపిస్తుండేది. ఆవిధంగా తండ్రి కూడ తగినంత దూరంలో ఉంటూ పిల్లలకు మార్గనిర్దేశం చేయాలనేమీ లేదు. ఆప్యాయతానురాగాలతో కలగలసిపోతూ ఉన్నప్పుడే వారు మీ దగ్గర నేర్చుకునేందుకు ముందుకొస్తుంటారు. ప్రేమానురాగాల కోసం ఎదురుచూస్తోన్న పిల్లలను దగ్గరకు పిలిచి, 'మీరే నా ప్రపంచం' అని తెలియజేసినట్లయితే, వారు సంతోషానందభరితులైపోతుంటారు. వారి యొక్క ఆత్మవిశ్వాసం బలపడుతుంటుంది. వారి చేస్తూండే ప్రయత్నాలను అభినందిస్తూ, మార్గనిర్దేశం చేసినట్లయితే, తమ రోల్‌మోడలైన తండ్రి కంటే గొప్ప స్థాయికి చేరుకుంటుంటారు. ●

# తిరస్కరించిన కుమారుడు, అర్థం చేసుకున్న కుమారుడు!



స్వయంకృషితో ఉన్నతస్థానాన్ని చేరుకున్న మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి అతను. తను కలలు కనినట్లుగా సొంత ఇంటిని నిర్మించుకున్నాడు. తన ఒకే ఒక్క కుమారుని చదివించి, మంచి ఉద్యోగంలో చేర్పించి, పెళ్ళి చేశాడు. ఇద్దరు మనుమలు పుట్టారు. సంతోషకరమైన సమిష్టి కుటుంబంలాగ జీవించసాగారు.

వృద్ధాప్యంలో ఒంటరితనం దారుణం. అది ఆయనను త్వరగానే వెంటాడింది. అనారోగ్య సమస్యలతో ఆయన భార్య అకస్మాత్తుగా మరణించింది. ఆ వేదన నుంచి ఆయన బయటపడలేని స్థితి.

అత్తగారు చనిపోగానే కోడలు తన విశ్వరూపాన్ని చూపించడం మొదలుపెట్టింది. ఇంటిని నిర్మిస్తున్నప్పుడే ఆ పెద్దాయన, తనకు, తన భార్యకు ఒక పెద్ద పడకగది, కొడుకు - కోడలికి ఒక పెద్ద గది, మనుమలు - మనుమరాళ్ళు పెరిగినప్పుడు, వాళ్ళకు అంటూ ఒక ప్రత్యేకమైన గది అంటూ పథకం ప్రకారం నిర్మింపజేశాడు. బయట కారుషెడ్డుకు ప్రక్కనే, డ్రైవర్‌కో లేక అకస్మాత్తుగా వస్తుండే దూరపు బంధువుల కోసమో అంటూ ఒక చిన్న గదిని నిర్మించడం జరిగింది.

''అత్త చనిపోయింది కదా? ఇంకా మామయ్యకు ఎందుకు అంత పెద్ద గది? మన పిల్లలకు ఆ గదిని ఆడుకునేందుకు వదిలేయ వచ్చు కదా? ఆయనను అక్కడ్నుంచి ఖాళీ చేయమని చెప్పండి'' అంటూ భర్తను పీడించసాగింది.

భార్య మాటను కాదనలేని అతను, తన తండ్రితో, ''నాన్నా, అకస్మాత్తుగా అమ్మ చనిపోయింది కదా! ఇంటి పనులన్నింటిని నా భార్యే చేయాల్సివస్తోంది. మీ ఎదురుగా క్యాజువల్‌గా నైటీ ధరించి పనులను చేయడానికి ఇబ్బందులు పడుతోంది''అని అన్నాడు. అందుకు ఆ పెద్దాయన ''నా కోడలు ఎటువంటి దుస్తులను ధరించినప్పటికీ నాకెలాంటి అభ్యంతరాలు లేవు''అని జవాబిచ్చాడు. అయినప్పటికీ ఆయన మాటలను కొడుకు పట్టించుకోలేదు. ''ఆవిధంగా తను మీముందు ఫ్రీగా తిరగలేదు నాన్నా. దయచేసి అర్థం చేసుకోండి. కారుషెడ్డు ప్రక్కనున్న ఆ చిన్నగదిలో మీరు ఉన్నట్లయితే, సమస్యలే ఉండవు''అని అన్నాడు.

పెద్దాయన మౌనాన్ని పాటిస్తూ, తన గదికి చేరుకున్నాడు. ఆయనకు తగినంత పరామర్శ, భోజనం అంటూ అన్నీ వరుసగా తగ్గిపోతుండటాన్ని గమనించాడు. మనుమలు - మనుమరాళ్ళను కూడ ఆయన దగ్గరకు రానీయకుండా ఆ కోడలు కట్టడి చేయసాగింది. కాలగమనంలో ఆయనకు పరిస్థితి అవగతమయ్యింది.

రెండు నెలలు గడిచిపోయాయి. పెద్దాయన ఒకరోజు తన కుమారుడిని పిలిచి, విమాన టిక్కెట్లను అందిస్తూ, ''ఉత్తర భారత దేశ యాత్రకు ఏర్పాటు చేశాను. కుటుంబంతోపాటు 10 రోజులు యాత్రకు వెళ్ళి రండి''అని చెప్పాడు. ''మీరూ మాతోపాటు రావడం లేదా?'' అని కొడుకుగానీ, కోడలుగానీ అడగలేదు. ఆ పెద్దాయన పట్ల వారి యొక్క అలక్ష్యం అర్థమయ్యింది. అనంతరం వారు కుటుంబ సమేతంగా, సంతోషంగా యాత్రకు వెళ్ళారు.

ఆ పెద్దాయన అంతకుముందే మాట్లాడి ఏర్పాటు చేసినవిధంగా ఆ ఇంటిని ఐదు కోట్ల రూపాయలకు విక్రయించాడు. వెంటనే తనకు ఒక చిన్న ఇంటిని కొనుక్కుని, తన వస్తువులను ఆ ఇంటికి తరలించాడు. కుమారునికి ఒక అద్దె ఇంటిని మాట్లాడి, అతని వస్తువులను కూడ ఆ ఇంటికి చేరవేయించాడు.

యాత్రను ముగించుకుని ఇంటికి వచ్చిన కుమారుడు, తమ ఇంటికి తాళం వేసివుండటాన్ని, ముఖద్వారం దగ్గర ఒక వాచ్‌మేన్ నిలబడివుండటాన్ని చూసి ఆందోళనకు గురయ్యాడు. ఆ వాచ్‌మేన్ అతడిని లోపలకు అనుమతించకపోవడంతో, కోపావేశంతో తండ్రికి ఫోన్ చేసి అరిచాడు. అప్పుడు ఆ తండ్రి, ''అక్కడే ఉండు, అరగంటలో వచ్చేస్తాను''అని చెప్పి, చెప్పినట్లుగానే వచ్చాడు.

కారు దిగి వచ్చిన ఆ పెద్దాయన తన కుమారునికి అద్దె ఇంటి తాళం చెవిని అందించి, జరిగిన సంగతిని వివరించాడు. ''నేను



సంపాయించి కట్టిన ఇంట్లో, నేను ఒక పరాయివాడిగా ఉండేందుకు ఇష్టం లేదు. అందుకే ఇంటిని అమ్మేశాను. నేను విడిగా ఉంటాను. నీకు అద్దె ఇంటిని చూసి, అడ్వాన్స్ కూడ ఇచ్చి, ఒక సంవత్సరం అద్దెను కూడ చెల్లించాను. నీ వస్తువులను అక్కడకు చేరవేశాను. ఆ తరువాత నువ్వు ఆ ఇంట్లో ఉండటమా, లేక వేరే ఇంటికి వెళ్ళడమా అనేది నీ ఇష్టం. అక్కడ నీ భార్య తన ఇష్టం వచ్చినట్లుగా దుస్తులను ధరించవచ్చు''అని చెప్పి, వెళ్ళిపోయాడు ఆ పెద్దాయన.

తండ్రిని తిరస్కరించిన తనకు ఈ దండన సరైనదేనని ఆ కుమారుడు భావించగా, కోడలు తల దించుకుంది.

ఇది ఇంకొక కుమారుని కథ. హరిబాబు భార్య చనిపోయినప్పుడు అతనికి 45 యేళ్ళు. పలువురు బంధుమిత్రులు ఆయనను ఇంకొక పెళ్ళి చేసుకోమంటూ బలవంతపెట్టారు. అయితే హరిబాబు అందుకు అంగీకరించలేదు. ''నా భార్య తన గుర్తుగా నాకొక కుమారుడిని అందించి వెళ్ళిపోయింది. మా బిడ్డను పెంచి పెద్దజేయడమే నా బాధ్యత. తనకు అమ్మలాగ ఉంటూ చూసుకుంటాను. నేను మళ్ళీ పెళ్ళి చేసుకుంటే నాకు ఇంకొక మంచి భార్య లభించవచ్చు. అయితే నా బిడ్డకు మంచి అమ్మ దొరుకుతుందా? అనే విషయం సందేహమే. కాబట్టి ఇకపై నా జీవితం నా కుమారుని కోసమే. ఇంకొక పెళ్ళి నాకు అవసరం లేదు''అని చెప్పాడు.

కాలం పరుగులు పెట్టింది. కొడుకు బాగా చదివి, పట్టాను పొంది, తండ్రి వ్యాపారాన్ని చూసుకునే స్థాయికి ఎదిగాడు. ఆ తండ్రి, తన ఇంటిని, వ్యాపారసంస్థను కొడుకు పేరిట వ్రాసి, విశ్రాంతి తీసుకోవడం ప్రారంభించాడు. కుమారునికి పెండ్లి చేసి, కుమారునితోపాటే ఉండసాగాడు. అతను ప్రశాంతంగా జీవించసాగాడు.

ఒక సంవత్సరం గడిచింది. ఒకరోజు నడక వ్యాయామాన్ని చేసి, ఇంటికి చేరుకున్న ఆయనకు బాగా ఆకలిగా అనిపించింది. ''టిఫిన్ రెడీగా ఉందా తల్లీ?''అని కోడలిని అడిగాడు. ''రాత్రి మిగిలిన ఇడ్లీలను ఉప్మాగా చేశాను. అది మాత్రమే ఉంది మామయ్యా''అంటూ ఆయనకు వడ్డించింది. ఆయన టిఫిన్ చేసి, తన గదికి వెళ్ళిపోగానే, కుమారుడు టిఫిన్ చేయడానికి వచ్చాడు. అతనికి, తనకు పూరీని చేసి వడ్డించింది అతని భార్య.

తండ్రికి, తన భార్యకు మధ్య జరిగిన సంభాషణను అతను విన్నాడు. నాన్నకు పూరీ అంటే చాలా ఇష్టం. ఆ విషయం అతని భార్యకు కూడ తెలుసు. అయినప్పటికీ, తన తండ్రికి పాత ఇడ్లీలతో చేసిన ఉప్మాను తినిపించి, తమకు మాత్రం పూరీలను వడ్డించిందే అంటూ ఆలోచించాడు. అతనికి కాసేపు ఏమి చేయాలో అర్థం కాలేదు. ఏమీ మాట్లాడకుండా కార్యాలయానికి బయలుదేరాడు. ఆ రోజంతా అతని మనస్సులో ఆ సంఘటన గురించిన ఆలోచనలే. చివరకు ఒక గట్టి నిర్ణయాన్ని తీసుకున్నాడు.

మరుసటిరోజు ఉదయాన్నే ఆ ఇంటికి వకీలు వచ్చాడు. అప్పుడు సదరు కుమారుడు తన తండ్రిని పిలిచాడు. ఆ వకీలును చూసిన తండ్రి, ''ఏంటబ్బాయ్? ఎందుకు వకీలును రప్పించావు?''అని అడిగాడు. అందుకు ఆ కుమారుడు ''నా పేరిటనున్న ఆస్తులన్నింటినీ మీ పేరుకు మార్చేశాను. ఇకమీదట ఈ ఇంటిపై, వ్యాపారసంస్థపై నాకు ఎటువంటి హక్కు లేదు. నేను ఇకమీదట నెల నెల జీతాన్ని అందుకునే సాధారణ ఉద్యోగిగా ఉండబోతున్నాను. నేనూ, నా భార్య అద్దె ఇంటికి వెళుతున్నాం''అని చెప్పాడు.

ఆందోళన చెందిన ఆ తండ్రి, ''ఎందుకు ఈ ఆకస్మిక నిర్ణయం?'' అని ప్రశ్నించాడు. ''లేదు నాన్నా! మీ విలువ ఏమిటనేది నా భార్యకు అవగతం చేయాల్సిన పరిస్థితి ఎదురయ్యింది. ఇకపై మీకు నచ్చిన భోజనాన్ని తినేందుకు మీరు చేతులు చాపవలసిన పరిస్థితి ఎదురుపడకూడదు''అంటూ జవాబిచ్చాడు ఆ కుమారుడు.

గుర్తింపు ఇచ్చినవారిని అలక్ష్యం చేయకూడదు. •

ఎక్కువ సమయం తల్లే, పిల్లలతోపాటు ఉండటం వలన, తల్లి ప్రేమాభిమానాలను, త్యాగాలను పిల్లలు పొగడుతుంటారు. నాన్న ఏం చేస్తున్నారనే విషయం పలువురు పిల్లలకు తెలియడం లేదు. ఆయన గొప్పతనాన్ని గురించి పలువురు తల్లులు, పిల్లలకు చెప్పడం లేదు. కొంతమంది తల్లులు, పిల్లలతో తండ్రులను గురించిన లోపాలను ఎత్తిచూపుతూ, వారి మనస్సులలో తమకు తెలియకుండానే వ్యతిరేక భావనలను బలంగా నాటడం జరుగుతుంటుంది. గుర్తించబడని నాన్న యొక్క త్యాగం అత్యున్నతమైనది.

● చిన్నారిని, తల్లి పదినెలలపాటు గర్భంలో మోస్తోంది. నాన్న, జీవితపర్యంతం హృదయంలో మోస్తున్నాడు. ఇద్దరూ సమమే. అయితే తండ్రి యొక్క ప్రేమాభిమానాలు, త్యాగాలు తక్కువగా భావించబడుతున్నాయి.

● అమ్మ, జీతం లేకుండా కుటుంబంకోసం శ్రమిస్తోంది. నాన్న, తను కష్టించి, సంపాయించిన జీతాన్ని కుటుంబంకోసం ఖర్చు చేస్తున్నాడు. వాళ్ళిద్దరి కృషి సరిసమమే. అయినప్పటికీ, నాన్న త్యాగాలను గురించి ఏమంతగా పట్టించుకోవడం లేదు.

● పిల్లలు తినాలని ఆశించినవాటిని అమ్మ వండి తినిపిస్తుంటుంది. పిల్లలు అడిగినవి నాన్న కొని, అందిస్తుంటాడు. ఇద్దరి ప్రేమాభిమానాలు సరిసమం. అయితే అమ్మ యొక్క ప్రేమాభిమానాలు గొప్పగా మాట్లాడబడుతుంటాయి. అదేసమయంలో నాన్న గురించి ఏమంతగా మాటలు ఉండవు. ఆ విషయంలో ప్రతి ఒక్కరూ పట్టీ పట్టనట్లుగానే ఉంటుంటారు.



# గుర్తించబడని త్యాగము!

● పొరుగూరుకు వెళ్తుండే పిల్లలు ముందుగా అమ్మతోనే చరవాణి ద్వారా మాట్లాడుతుంటారు. ఎప్పుడైనా 'గాయం'అయినట్లయితే, 'అమ్మా'అంటూ ఏడుస్తుంటారు. డబ్బులు, వస్తువులు అంటూ ఏవైనా అవసరమైనప్పుడే నాన్న గుర్తుకొస్తుంటాడు. అయితే, మిగతా సమయాలలో పిల్లలకు నాన్నను గురించిన తలంపే ఉండదు. ఈ విషయాన్ని తలుచుకుంటూ తండ్రి వేదనపడటం లేదు. అలాగే పిల్లల నుంచి ప్రేమాభిమానాలను పొందే విషయంలో, తరతరాలుగా తండ్రి వెనుకబడే ఉంటున్నాడు.

● బీరువా నిండుగా అమ్మ యొక్క రంగురంగుల దుస్తులు ఉంటుంటాయి. పిల్లల దుస్తులు కూడ ఎక్కువగానే ఉంటుంటాయి. అయితే నాన్న దుస్తులు చాలా తక్కువగా ఉంటుంటాయి. ఆయన తన అవసరాలను గురించి ఏమాత్రం కలత చెందడు. ఎక్కువగా దుస్తులను కొనుక్కోవాలని ఆయన భావించడు. అయినప్పటికీ, ప్రేమాభిమానాలను పొందడంలో, తగిన గౌరవమర్యాదలను పొందడంలో ఆయన వెనుకబడే ఉంటున్నాడు.

● అమ్మ దగ్గర చాలా బంగారు నగలు ఉంటుంటాయి. పిల్లలకు కూడ నగలను అలంకరించి ఆనందిస్తుంటారు. అయితే, నాన్నకు అంటూ ఎటువంటి ఆభరణం ఉండదు. తనకంటూ ఆయన ఎటువంటి నగలను కొనడం జరుగదు. అయినప్పటికీ, నాన్న త్యాగాన్ని గుర్తించడం లేదు.

● కుటుంబంకోసం నాన్న నిత్యం కఠోరశ్రమను చేస్తూ ఉంటాడు. అయితే, అంగీకారానికి సంబంధించినంతవరకు ఎప్పుడూ ఆయన వెనుకబడే ఉంటుంటాడు.

● పిల్లలకు పాఠశాల లేక కళాశాల ఫీజులను చెల్లించాల్సిన సమయంలో, తన అవసరాలను తగ్గించుకుంటూ, అందుకు తగిన విధంగా సాయం చేస్తుంటుంది అమ్మ. నచ్చిన వంటను అమ్మ వండినట్లయితే, పిల్లలు అధికంగా తినేస్తుంటారు. అప్పుడు నాన్న ఊరగాయను నంజుకుంటూ భోజనాన్ని ముగిస్తుంటాడు. ఇద్దరి త్యాగాలు సరిసమమే. కానీ, నాన్న త్యాగం గురించి ఎక్కడా ప్రస్తావించబడటం లేదు.

● తల్లిదండ్రులకు వయస్సు పైబడగానే, 'అమ్మ అయినా ఇంటిపనులను చేయడానికి ఉపయోగపడుతుంటుంది. నాన్న వలన ఎటువంటి ప్రయోజనం లేదు' అని భావిస్తుంటారు కొంతమంది పిల్లలు. మనుమలు - మనుమరాళ్ళ పెంపకం, బయట పనులను చేయడంలో ఆయన కృషిని గురించి ఏ ఒక్కరూ మాట్లాడటం లేదు.

ఈవిధంగా వెనక్కి తగ్గి ఉంటోన్న నాన్న, కుటుంబానికి వెన్నెముకగా ఉంటున్నాడు. అందుకే ఆయన వెనుక ఉంటున్నాడు. వెన్నెముక మనలను నిటారుగా నిలబెట్టినట్లుగా, కుటుంబాన్ని కూడ నిలబెట్టడానికి నాన్న త్యాగమే కారణం. గుర్తించబడని నాన్న త్యాగాలను గుర్తించి, కీర్తించుదాము. ●


RAMRAJ ©
LiTTLE STARS ®
KIDS DHOTIS • SHIRTS • KURTAS
The Brand Trust Report - India Study 2021
Power of Trust
India's Most Trusted Dhotis Brands
Available at Ramraj Showrooms & All leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in


RAMRAJ
CULTURE CLUB®
MATCHING DHOTIS ● SHIRTS
Shop Online at www.ramrajcotton.in




Available at Ramraj Showrooms & All leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in


The Brand Trust Report - India Study 2021
Power of Trust
India's Most Trusted Dhotis Brands
Culture India™
TRADITIONAL KURTAS ● DHOTIS
BY
RAMRAJ©
Shop Online @ www.ramrajcotton.in

మీ ఇంటికే రావలెనా?
రావాలనుకుంటున్నారా?

# తేటతెలుపు

## చందాదారులుగా మారిపోండి!



'ఉన్నతమైన భావనలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాలి' అనే గొప్ప లక్ష్యంతో అత్యంత విలువైన వ్యాసాలను వరుసక్రమంలో ప్రచురిస్తోంది తేటతెలుపు. ఈ మాసపత్రిక ప్రతి ఒక్క కుటుంబంలో భద్రంగా పెట్టుకునే బొక్కిసంలాగ విరాజిల్లుతోంది.

**ఒక సంవత్సర చందా రూ.200**
**రెండు సంవత్సరాల చందా రూ.380**

చెక్కు/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపించవచ్చు **VENMAII** అనే పేరిట చెక్కు/డి.డి పంపించవచ్చు. వెనుక మీ పేరు, చిరునామాను వ్రాయండి.

లేక

VENMAII అనే బ్యాంకు ఖాతాకు (A/C No : 1809135000000299, Karur Vysya Bank, Tirupur SR Nagar Branch - IFSC : KVBL0001809) డబ్బును చెల్లించి, దాని యొక్క నకలు ప్రతిని ఫారంతో పాటు పంపించాలి.

- మనియార్డర్లు స్వీకరించబడవు.
- రామ్‌రాజ్ షోరూములన్నింటిలో మీ చందాలను చెల్లించవచ్చు.

**VENMAII**
10, Sengunthapuram, Mangalam Road, Tirupur-641604.
email: venmaii@ramrajcotton.net

**చందాలను చెల్లించేందుకు, తేటతెలుపు పత్రికలను మొత్తంగా కొనుక్కునేందుకు సంప్రదించండి :**
**ఫోన్ :**
**0421–4304106, 98422 74137**

## ఒకే నిముషంలో తేటతెలుపు చందాదారులుగా మారిపోవచ్చు!

మీ చందాను PhonePe G Pay
Net transfer ద్వారా చెల్లించండి.

UPI పరివర్తన ద్వారా మొబైల్ ఫోన్ ద్వారా వెన్‌మై బ్యాంకు ఖాతాకు చందా మొత్తాన్ని చెల్లించవచ్చు. వెన్‌మై UPI id: kvbupiqr.75626@ kvb

Bharat QR code సౌకర్యము ఉన్న మొబైల్ బ్యాంకింగ్ యాప్ ఉన్నవారు, అందులో ఇక్కడ ఉన్న వెన్‌మై బ్యాంక్ ఖాతా QR code - ను స్కేన్ చేసి చందా చెల్లించవచ్చు.

డబ్బు చెల్లించినందుకుగాను బ్యాంకు సమాచారాన్ని Forward చేయండి. దానితోపాటూ మీ యొక్క పూర్తి చిరునామాను, మీ చరవాణి ద్వారా వాట్సాప్ చేయండి. చరవాణి సంఖ్య : 98422 74137

**బ్యాంకు ఖాతా వివరాలు : Venmaii**
**A/C No: 1809135000000299**
**Karur Vysya Bank, Tirupur SR Nagar Branch**
**IFSC Code: KVBL0001809.**

## విద్యార్థి/విద్యార్థినులకు ప్రత్యేక తగ్గింపు



(6 వ తరగతికి పైగా చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ తగ్గింపు అందించబడుతోంది. చందాను చెల్లిస్తున్నప్పుడు విద్యార్థినీవిద్యార్థుల గుర్తింపు అట్ట యొక్క నకలు ప్రతిని జతచేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
|---|---|
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |

## సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక తగ్గింపు




(60 యేళ్ళు పైబడినవారికి ఈ తగ్గింపు అందించబడుతోంది. పుట్టినతేదికి సంబంధించిన తగిన ఆధారంతో కూడిన నకలు ప్రతిని జత చేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
|---|---|
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |

రామ్‌రాజ్ షోరూములలో రూ.10,000 లకు పైగా దుస్తులను కొనుక్కునేవారికి
**ఒక సంవత్సర చందా బహుమతిగా అందించబడుతుంది.**

# అర్థం చేసుకోగల తండ్రిగా ఉండేందుకు ప్రయత్నించండి!



తల్లి, కాఫీ గ్లాసును తీసుకొచ్చి అందివ్వగానే కుమారుడు, తన ముఖాన్ని చిట్లించుకున్నాడు. ''అసలు ఈ కాఫీ ఏమాత్రం టేస్టీగా ఉండదు. ఇది నాకస్సలు నచ్చదు''అని చెప్పిన ఆ కుమారుడు, వేరొక కాఫీ బ్రాండ్‌ను గురించి చెప్పాడు. ''అది ఎంత టేస్టీగా ఉంటుందో తెలుసా?''అని అన్నాడు.

''దీనిలో ఏమి లోపం?''అని అడిగిన తల్లి, ''అవును, టేస్టీగా ఉంటుందని అంటున్నావే! ఆ కాఫీని నువ్వెప్పుడు త్రాగావు?''అని ప్రశ్నించింది. ''పోయిన వారమే తాగాను. మంచి వాసన, సూపర్ టేస్టీ. కాఫీ తాగిన తరువాత, చాలాసేపు నాలుకపై ఆ రుచి ఉంటూనే వుంది''అని బదులిచ్చాడు. ''నువ్వు చెప్పే కాఫీపొడి ధర, మనం తీసుకునేదానికంటే రెండింతలు అధికంగా ఉంటుంది. అది మనకు తగదు''అని స్థిరచిత్తంతో చెప్పింది ఆ తల్లి.

మరుసటిరోజు ఉదయం, ఆ కుమారునికి అమితాశ్చర్యం. అతను చెప్పిన బ్రాండ్‌కు చెందిన కాఫీ అతనికి లభించింది. ''ధర అధికమని చెప్పావు కదా? మరి ఇప్పుడు ఎలాగ...?''అంటూ తల్లిని ప్రశ్నించాడు ఆ కుమారుడు. ''నిన్న నువ్వు ఆశగా చెప్పిన విషయం నాన్న చెవుల్లో పడింది. ఆయన నిన్న రాత్రే దీనిని తీసుకొచ్చాడు''అని చెప్పింది ఆ తల్లి.

ధర రెండింతలు అధికమైనప్పటికీ, కుమారుని యొక్క ఆశే ప్రధానమని అవగతం చేసుకోవడమే తండ్రి యొక్క ప్రత్యేకత. పిల్లలను అర్థం చేసుకోగల తండ్రిగా ఉండేందుకు ఏం చేయాలి?

❖ మనం అనుకున్నట్లుగా మన పిల్లలు పెరగడం లేదు. మన కోరికలను, ఆశయాలను నెరవేర్చేందుకు వాళ్ళు పుట్టలేదు. తాము ఏవిధంగా ఉండాలనే విషయానికి సంబంధించి వాళ్ళకు కొన్ని కొన్ని కోరికలు ఉండవచ్చు. ఆ విషయాన్ని అర్థం చేసుకోవాలి. వాళ్ళ యొక్క లక్ష్యాలు నెరవేరేందుకు తగిన సాయాన్ని చేయండి.

❖ 'మనం అనుకున్నట్లుగా మన పిల్లలు జీవించినప్పుడే, వాళ్ళు సంతోషంగా ఉండేందుకు కుదురుతుంద'నుకుంటూ వాళ్ళను బలవంతపెట్టవద్దు. ఏది సంతోషాన్ని అందిస్తుందనే విషయములో వాళ్ళకు వేరే అభిప్రాయాలు ఉండవచ్చు.

❖ 'ఇదే నీ భవిష్యత్తుకు మంచిది'అంటూ ఏ ఒక్క విషయాన్నీ మీరే తీర్మానించవద్దు. వాళ్ళను కట్టడి చేయవద్దు. వాళ్ళ యొక్క స్వతంత్ర్యానికి అడ్డుపడితే, మెల్లమెల్లగా వాళ్ళు దూరముగా జరిగి పోతుంటారు. విశాలహృదయంతో వాళ్ళ యొక్క నిర్ణయాలను పరి శీలించండి. ఏమైనా తప్పులుంటే సరిదిద్దండి.

❖ పిల్లలు తీసుకునే నిర్ణయాలను, వారు ఎంపిక చేసే విషయా లను ఆదరించండి. పెరిగేకొలదీ, వారు వెళ్తూ ఉండే బాటలో పలు సమస్యలను, సవాళ్ళను ఎదుర్కోవలసి రావచ్చు. ఆ యా సమయా లలో తండ్రి యొక్క సలహాలను, ఆదరణను, పిల్లలు అధికంగా ఎదురు చూస్తుంటారు. ఆ విషయంలో ఆలస్యం చేయవద్దు. వారు ఆ యా విషయాలలో ఓడిపోయినప్పటికీ, తండ్రి యొక్క ఆప్యాయతాను రాగాలు, ఆదరణలో ఎటువంటి లోపం ఉండదనే విషయాన్ని స్పష్టీకరించి వివరించండి.

❖ మనం జీవించిన పరిస్థితులు వేరే విధం. కాలం కూడ వేరే విధం. మన పిల్లలు వేరొక తరానికి చెందిన గుర్తింపులు. ఆ తరానికి చెందిన లక్షణాలే వారిలో ఉంటుంటాయి. ''మేమందరం ఆకాలంలో...'' అంటూ హితబోధనలు చేయకుండా, నవీనకాలపు విలువలతో వారిని అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలి.

❖ మనం 100% ఖచ్చితమైన వ్యక్తులం కాదు. మన పిల్లలు కూడ అంతే. మనలో లేని ఖచ్చితత్వాన్ని వారిలో ఎదురుచూడ కూడదు. వాళ్ళు కూడ తప్పులను చేయవచ్చు. 'పెద్దలు చెప్పేది వినాలి'అంటూ వారి యొక్క కార్యనిర్వహణకు అడ్డుపడకూడదు. తప్పుల నుంచే ఎవరైనా నేర్చుకుంటుంటారు. వారు తప్పులు చేసిన ప్పుడు, ఎత్తిపొడుపు మాటలతో కష్టపెట్టకుండా, ఆ యా తప్పులను సరిదిద్దే మార్గాలను గురించి వివరించాలి.

❖ పిల్లలు కూడ తమ జీవితంలో పలు కష్టాలను దాటుకునే వస్తుంటారు. భావోద్వేగపరంగా సందిగ్ధతలు ఎదురవుతుంటాయి. చుట్టూవున్న పరిస్థితులు, స్నేహితులు పలు సవాళ్ళను ఏర్పరచి వుండొచ్చు. ఆ యా విషయాలను వారు, తమ చేతల ద్వారా, మాటల ద్వారా వ్యక్తీకరిస్తుంటారు. ఆ యా సందర్భాలలో వారిని తిట్టకూడదు. వారి యొక్క సమస్యలను, వారి యొక్క దృక్కోణంలో చూసేందుకు ప్రయత్నించండి. 'నేనున్నాను'అంటూ వారికి తగిన ఆదరణ ఇవ్వండి. వారు మనస్సు విప్పి మాట్లాడేంతగా, వారితో కలసిపోవాలి.

❖ పాఠశాలకు వెళ్ళడాన్ని మొదలుపెట్టినప్పట్నుంచి, కాలేజీ చదువు ముగిసేంతవరకు ఒక బాలుడు / బాలిక అనేకమైన సమస్య లను ఎదుర్కోవడం జరుగుతుంటుంది. ఉద్యోగంలో చేరినప్పట్నుంచి వేరేవిధమైన సమస్యలు ఎదురవుతుంటాయి. వారు, ఇన్ని సమస్యల మధ్య ఉన్నప్పుడు, మధ్యలో మీరు కూడ ప్రవేశించి, లేనిపోని మీ కోరికలను వారి తలలపై పెట్టవద్దు. వారి చేతనైన లక్ష్యాలను వారే నిర్ణయించుకోనివ్వండి. వారి యొక్క ప్రతిభాపాటవాలతో ఆ యా లక్ష్యాలను వారు సాధించేందుకు తగిన సాయాన్ని అందిస్తూ, మార్గ నిర్దేశం చేయండి. ●

## పాఠకుల స్పందన!

**తే**టతెలుపు 'గొప్పతనము' ప్రత్యేక సంచికలోని వ్యాసాలన్నీ అద్భుతం. 'ఇంటికీ, దేశానికీ గొప్పతనాన్ని అందించగల ఉన్నత మైన జీవితాన్ని వారు జీవించడమనేది అత్యంతావశ్యకం. మన తరువాతి తరానికి మంచి పద్ధతులను, నీతినియమాలను నేర్పించుదాం' అంటూ రామ్‌రాజ్ కాటన్ వ్యవస్థాపకులు కె.ఆర్. నాగరాజన్ గారు చెప్పిన విషయం ఎంతో ఉపయుక్తమైనది.

***– ప. అనితారాణి, గుంటూరు***

**ప్ర**తి ఒక్కరూ గొప్ప వ్యక్తులుగా మారేందుకు తగిన దిశానిర్దేశం చేసిన 'గొప్పతనము' ప్రత్యేక సంచికలో ఒక్కొక్క వ్యాసం విలువైనది. మంచి ఆలోచనలను అందించడంలో 'రామ్‌రాజ్ కాటన్' ప్రత్యేకతను కనబరుస్తోంది.

***– వి. ఆంజనేయులు, కరీంనగర్***

**నే**ను 'తేటతెలుపు' మాసపత్రికను క్రమం తప్పకుండా చదువుతుంటాను. ఈ పత్రిక పాఠకునిగా నేను గొప్పగా భావిస్తున్నాను. సంపాదకీయం, కథాసమయం, మిమ్మల్ని తలుచుకుంటూ గర్వించండి, గర్వించదగిన తల్లిదండ్రులుగా ఉండండి, ఘనత వహించిన కృషీవలునిగా మారండి, డాబుసరి మాటలు తప్పు అంటూ 'గొప్పతనము' ప్రత్యేకసంచికలోని వ్యాసాలన్నీ ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయి. మీ అందరి కృషికి నా మనఃపూర్వక కృతజ్ఞతలు.

***– డి.వి. చంద్రశేఖర్, కర్నూలు***

**'గొ**ప్పతనము' ప్రత్యేకసంచికను చదివి సంతోషించాను. గర్వించదగిన కృషీవలునిగా, గౌరవించదగిన జీవిత సహచరిగా, ప్రేమాభిమానాలను పంచే తల్లిదండ్రులుగా ఉండాలనే విషయాలను స్పష్టీకరించిన వ్యాసాలు నా మనస్సును బాగా ఆకట్టుకున్నాయి. ఇటువంటి ఉపయుక్తమైన మాసపత్రికను అందిస్తోన్న రామ్‌రాజ్ కాటన్ సంస్థ యాజమాన్యానికి నా అభినందనలు.

***– బొబ్బా ప్రసాదరావు, హైదరాబాద్***



# తండ్రి యొక్క బాధ్యతలు!

పిల్లల పెంపకంలో తల్లిలాగానే తండ్రికి కూడ కొన్ని బాధ్యతలు ఉన్నాయి. తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగాలను చేస్తోన్న నేటి ఆధునిక యుగంలో తండ్రి బాధ్యతలు మరింతగా పెరుగుతున్నాయి. కుటుంబం కోసం తగినంత సంపాయించడం, పిల్లలను క్రమశిక్షణతో పెంచడం వంటివి దాటుకుని, వారి యొక్క బాధ్యతలు మరింతగా పెరుగుతున్నాయి. పిల్లలతోపాటు తగినంత సమయాన్ని గడుపుతూ, వాళ్ళు చెప్పే విషయాలను చెవియొగ్గి వింటూ, వాళ్ళకు అత్యుత్తమ ముందస్తు ఉదాహరణగా ఉంటూ, పిల్లలను పెంచాల్సిన బాధ్యత తండ్రిది.

ఆవిధంగా శారీరక శ్రమతో, మానసికంగా, భావోద్వేగపరంగా పిల్లలకు సాయపడాల్సిన బాధ్యత తండ్రికి ఉన్నది. తత్ఫలితంగా లభించే మంచి విషయాలు ఎన్నెన్నో :

❖ తల్లి, తండ్రి కలగలసి ప్రేమాభిమానాలను కురిపిస్తున్నప్పుడు, చిన్నారి చక్కగా మాట్లాడటం, మాటలను వినడం అంటూ అన్నింటినీ త్వరితంగా నేర్చుకోవడం జరుగుతుంటుంది. వారి యొక్క పంచ జ్ఞానేంద్రియాలు చక్కగా పని చేయడము మొదలవుతుంది. అందరితో కలగలసిపోతుండే లక్షణం అలవడుతుంటుంది.

❖ పిల్లల పెంపకంలో తండ్రి, అదనపు శ్రద్ధాభక్తులను చూపించినట్లయితే, పిల్లలు అత్యుత్తమంగా చదవడం మొదలు పెడుతుంటారు. తండ్రి మార్గనిర్దేశకత్వంతో జీవిస్తుండే పిల్లలు, తప్పుడు మార్గాలలోకి వెళ్ళే అవకాశాలు చాలా తక్కువ.

❖ కుటుంబసభ్యులందరితో ప్రేమాభిమానాలతో ప్రవర్తిస్తూ, ఎటువంటి సమస్యనైనా కోపగించుకోకుండా పరిష్కరిస్తుండే తండ్రిని చూస్తూ పెరుగుతుండే పిల్లలు, భావోద్వేగాలను అదుపులో పెట్టుకుంటూ, ఉత్సాహవంతంగా ఉంటుంటారు. స్నేహితులు, మిగతా అందరితో ఆప్యాయతానురాగాలతో కలసిపోతూ మంచిపేరును పొందుతుంటారు.

❖ ఆరోగ్యవంతమైన ఆహార పదార్థాలను తినడం, శారీరక ఆరోగ్యాన్ని చక్కగా కాపాడుకోవడం, అందరితో కలగలసిపోవడం అంటూ ఉంటుండే తండ్రిని ముందస్తు ఉదాహరణగా చూస్తూ పెరుగుతుండే పిల్లలు, ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందుతుంటారు. వారి ప్రవర్తన చక్కగా ఉంటుంటుంది.

❖ కుటుంబం కోసం సంపాయించడం మాత్రమే కాకుండా, ఇంటిపనులలో కూడ పాలుపంచుకుంటుండే తండ్రిని చూస్తూ పెరుగుతుండే పిల్లలు, అన్ని పనులను అత్యుత్తమంగా చేస్తుంటారు. ఆ యా పనులకు సంబంధించిన శ్రమను గ్రహించడం జరుగుతుంటుంది. శారీరక శ్రమ యొక్క గొప్పతనాన్ని కూడ అవగతం చేసుకుంటుంటారు. కృషి, డబ్బుల విలువను గ్రహిస్తుంటారు. అందరినీ ఒకేవిధంగా చూస్తూ గౌరవిస్తుంటారు.

❖ ఒక నాణేనికి రెండు ప్రక్కలు ఉన్నట్లుగా, ఒక విషయానికి సంబంధించి ఒకటికంటే ఎక్కువ కోణాలు ఉండవచ్చు. ఒకరి దృష్టిలో తప్పుగా అనిపిస్తుండే ఒక విషయం, ఇంకొకరికి సరిగా అనిపించవచ్చు. ఈవిధంగా ఏ విషయాన్నైనా పలు కోణాలలో అంచనావేసి గ్రహిస్తుండే తండ్రి మార్గదర్శకత్వంలో పిల్లలు జీవితానికి సంబంధించిన ముఖ్యమైన విషయాలను తేలిగ్గా నేర్చుకుంటుంటారు. ఎటువంటి సమస్యకైనా తేలిగ్గా తగిన పరిష్కారాన్ని కనుగొంటుంటారు.

❖ గారాబంగా రక్షణ కల్పిస్తూ ప్రేమాభిమానాలను కురిపిస్తుంటుంది అమ్మ. పిల్లలు ఏదైనా కొత్త ప్రయత్నాన్ని చేస్తున్నప్పుడు, 'అవన్నీ వద్దు' అంటూ అమ్మ అడ్డుపడటానికి వెనుకనున్న కారణం, పిల్లలకు ఎటువంటి నష్టం జరుగకూడదనే అక్కర. అయితే, ప్రయత్నించి ఎదురుదెబ్బలు తిన్నప్పుడే నేర్చుకునేందుకు కుదురుతుందని, దిక్కు దిశ తెలియని అడవిలోకి నెట్టివేయడం తండ్రి యొక్క సహజ లక్షణం. పిల్లల ఆశలకు అడ్డుకట్ట వేయకుండా ఉండటమనేది తండ్రి బాధ్యత.

❖ పిల్లలకు నమ్మకమైన మొట్టమొదటి స్నేహితునిగా ఉండటమనేది తండ్రి యొక్క బాధ్యత. ఏ విషయాన్నైనా సహనంతో వింటూ, వాళ్ళ యొక్క సందేహాలను నివృత్తి చేస్తూ, మార్గనిర్దేశం చేస్తుండే తండ్రిని కలిగిన పిల్లలు భాగ్యవంతులు! ●

# శ్రద్ధాభక్తులతో నాన్న!


అమ్మ, నాన్న, అన్నయ్య, తమ్ముడు, అక్కయ్య, చెల్లెలు, తాత, అవ్వ అంటూ ఒక్కొక్క బంధం, ఆ యా బంధాలకు సంబంధించిన భావోద్వేగాలే మన జీవితానికి ఆధారం. గర్భాన్ని ధరించి, ప్రాణం పోసి ప్రసవించిన తల్లిబంధం, రక్తసంబంధం. తండ్రితో బంధమనేది భావోద్వేగపరమైనది.

తండ్రి అనే బంధం సరిగ్గా ఏర్పడినట్లయితే, ఒక్కొక్కరి తల వ్రాత ప్రకాశవంతంగా మారిపోతుంటుంది. పిల్లల యొక్క పద్ధతులు మరియు ప్రవర్తనకు ముందస్తు ఉదాహరణ నాన్నే. నాన్న చేతిని పట్టుకుని నడిచిన అనుభవానికి, ఏ ఒక్క బహుమతి సరితూగదు. నాన్న వీపుపై ఎక్కి కూర్చున్నప్పుడు పిల్లల వదనాలలో ఆనంద తాండవం. నాన్న చేయిని పట్టుకుని నడుస్తున్నప్పుడు వేదనలన్నీ మాయమైపోతుంటాయి. పిల్లలు దోగాడుతున్నప్పుడు, 'నేనున్నాను, దేనికీ భయపడవద్దు'అనే నమ్మకాన్ని అందిస్తుంటాడు. పిల్లలకు ఆయన నీడలాగ ఉంటుంటాడు. భవిష్యత్తులో నిరంతర పోరాటంతో పురోగమించగల బలాన్ని ఆయనే అందిస్తుంటాడు. ఎటువంటి సమస్యనైనా ఎదుర్కొని పోరాడే ఎదురీతను, ధైర్యాన్ని అక్కరతో నాన్నే నేర్పిస్తుంటాడు.

అక్కరతో ఉంటుండే నాన్న, తన పిల్లలను రోజూ బుజ్జగిస్తూ ముద్దుల వర్షాన్ని కురిపించడం లేదు. అమ్మలాగ అక్కున చేర్చుకోవడం లేదు. కానీ, ఆయన మనస్సు నిండుగా ప్రేమానురాగాలు. ఆ ప్రేమ లోతైనది. కొన్ని కొన్ని సమయాలలో రహస్యంగా ఉంటుంటుంది. కొన్ని సమయాలలో ఖండన తెలియజేసినప్పటికీ, అది పిల్లల క్షేమం కోసమే ఉంటుంటుంది. అయితే, పిల్లలకు అనారోగ్య సమస్యలు ఎదురైతే, అల్లాడిపోతుంటాడు. పిల్లలు భోంచేయకుండా నిద్రపోయినట్లయితే, నిద్రలేపి, అన్నం తినిపించి మరలా నిద్రపుచ్చుతుంటాడు.

ఒక ఉపాధ్యాయుడు తరగతిలో పాఠాన్ని చెబుతున్నాడంటే, జీవిత పాఠాలన్నీ నేర్పిస్తుండేది తండ్రి. పిల్లలు తమ ప్రతిభాపాటవాలను చక్కగా ఉపయోగించుకుని పురోగమించేందుకు ఆయనే మార్గదర్శిగా ఉంటుంటాడు. అపజయాలతో వేదనాభరితులైపోతున్నప్పుడు, పిల్లలను ఆ యా వేదనల నుంచి బయటకు రప్పించి, విజయపథంవైపుకు నడిపిస్తుంటాడు. నాన్న మాటలే, పిల్లల విజయానికి తగిన మంత్రాలు. అన్నింటిలో తమ పిల్లలు అత్యుత్తమమైన వాటినే పొందాలని ప్రతి తండ్రి యొక్క ఆశ.

ఒక చిన్నారి యొక్క మొట్టమొదటి రక్షణ వలయం నాన్నే ఏర్పరుస్తుంటాడు. దేశ ప్రధానికి పోలీసులు కల్పించే రక్షణకంటే అది బలమైనది. 'ఇదే పిల్లలకు మంచిది'అని నాన్న ఆలోచించే విషయాల ద్వారానే ఆ రక్షణ వలయాన్ని దాటుకుని వచ్చేందుకు కుదురుతుంది. ఏది మంచి, ఏది చెడు అనే విషయాలను విభజించి పిల్లలను సన్మార్గంవైపుకు నడిపిస్తుంటాడు. తప్పుడు విషయాలను ఎంచుకున్నట్లయితే, ఎదురయ్యే ప్రమాదాలను తన అనుభవసారంతో చక్కగా అవగతం చేయడం జరుగుతుంటుంది. ఒక చిన్నారి మంచి పేరును పొందడానికి వెనుక తండ్రి యొక్క మార్గనిర్దేశకత్వమే కారణం.



తండ్రిలాగ ఉత్సాహపరుస్తుండే స్నేహ బంధం వేరొకటి లేదు. పిల్లల విజయం వలన ఆయన పొందుతుండే సంతోషం, ఆయన వదనంలో ప్రకాశిస్తుంటుంది. 'నాన్న సరిగ్గా చెబుతుంటారు'అని నమ్ముతుండే పిల్లలు, ఎటువంటి సందేహం తలెత్తినప్పటికీ, ఆయన దగ్గరకు పరుగులు పెడుతుంటారు. ఎటువంటి సమస్య అయినప్పటికీ, ఆయన సలహాలను అడుగుతుంటారు. మంచి తండ్రే నమ్మకమనే కాంతిని ప్రకాశింప చేస్తూ ఉంటాడు.

# ప్రియమైన కూతురుకు నాన్న!

హరిణి తలాడిస్తూ ఏవేవో కథలను మాట్లాడుతుంటుంది. ''తల ఆడించకమ్మా, నాన్న జడ వేసి రిబ్బన్‌ను కట్టాలి కదా!'' అంటూ తండ్రి చెప్పగానే, రోబోలాగ కదలకుండా ఉండిపోతుంటుంది. తల్లి, ఉదయాన్నే అకస్మాత్తుగా ఉద్యోగానికి వెళ్ళాల్సిన పరిస్థితి. ఇంటి పనిమనిషికి ఈరోజు సెలవు కావడం వలన, ఐదేళ్ళ హరిణిని పాఠశాలకు తీసుకెళ్ళేందుకు తయారుచేసి, పాఠశాలలో వదలి రావలసిన బాధ్యత తండ్రి భుజాలపై పడింది.

జడను అల్లి, రిబ్బన్ కట్టి, ముడివేసిన తరువాత, ''హరిణి పాప రెడీ అయ్యింది''అని సంతోషముగా చెబుతూ, హరిణి ముందుకొచ్చి నిలబడి, కూతురు వైపు చూశాడు ఆ తండ్రి. కొన్ని వెంట్రుకలు జడలో కలిసిపోకుండా, తలపైన రెండుప్రక్కలా గాలికి అటు ఇటు కదలాడసాగాయి. 'అయ్యో, జడను సరిగ్గా వేయలేదే!'అనుకుంటూ ఆ తండ్రి బాధపడ్డాడు. అప్పుడు హరిణి, అద్దములో తన వదనాన్ని చూసుకుంటూ, ''లేదు నాన్నా, ఇదే లేటెస్ట్ స్టైల్''అని చెప్పి బయలుదేరింది. తండ్రి కళ్ళు ఆనందంతో మెరుస్తుండగా, హరిణిని పాఠశాలకు తీసుకెళ్ళాడు.

సాయంత్రం కూతురును పిలుచుకుని వచ్చేందుకు పాఠశాలకు వెళ్ళిన తల్లి, ''ఇదేమిటే? నాన్న ఈవిధంగానే జడ వేశారా?''అని కోపంతో ప్రశ్నించింది. అందుకు హరిణి నవ్వుతూ, ''నాన్నను ఏమీ అనొద్దు అమ్మా, ఆయనకు తెలిసినవిధంగా జడను వేశారు. నువ్వు ఏమైనా అంటే నాన్న బాధపడతారు''అని బదులిచ్చింది.

కూతుళ్ళు తండ్రిపట్ల చూపించే ప్రేమానురాగాలలో అధికారం, హక్కు కలగలసిపోయి వుంటుంటాయి. 'నన్ను వదిలేసి మీరు ఎవరిపట్ల అధికమైన ప్రేమాభిమానాలను చూపించకూడదు'అనే అధికారం. 'ఏదైనాసరే, నాకే ముందుగా చేయాలి'అనే హక్కు.ఈ కలయికే కూతురి భావోద్వేగాలు.

తండ్రులకు ఎప్పుడూ కూతుళ్ళే గారాలపట్టీలు. తన భార్యపట్లనున్న ప్రేమాభిమానాలకంటే ఎన్నోరెట్లు ప్రేమాభిమానాలను కూతుళ్ళపై కురిపిస్తుంటారు. కూతుళ్ళపైన తల్లి యొక్క ప్రేమాభిమానాలలో కొంత ఖండన ఉంటుంటుంది. కూతుళ్ళపట్ల ఉన్న అక్కర అది. కానీ, ఆ ఖండనే కూతుళ్ళను నాన్నవైపుకు నడిపిస్తుంటుంది.

పురుషులు, తమ జీవితంలో ముగ్గురు తల్లులను కలుసుకుంటుంటారు. మొదటగా జన్మనిచ్చిన తల్లి, రెండవదిగా తల్లి ప్రసవించి, బహుమతిగా అందించిన సోదరి రూపంలో తల్లి, మూడవదిగా, తన భార్య బహుమతిగా అందించిన కూతురు రూపంలోనున్న తల్లి. ఈవిధంగా కూతురు రూపంలోనున్న తల్లి, తన తండ్రిని ఇష్టపడటానికి వెనుక పలు కారణాలు ఉన్నాయి.

తమ జీవితంలో లభించిన నిజాయితీపరుడైన స్నేహితుడు, తమ తండ్రేనని యువతులు భావిస్తుంటారు. ప్రపంచాన్ని పరిచయం చేసిన మొదటిరోజు నుంచి తాము పెరుగుతుండే ఒక్కొక్కరోజు, ప్రపంచపోకడను నేర్పిస్తుండే ప్రప్రథమ గురువు తండ్రే. ఇది కూతుళ్ళకు దొరుకుతుండే ఒక అవకాశం. కానీ, కుమారులపై చూపించే అదే కోపాన్ని, తండ్రులు కూతుళ్ళపై చూపించడం లేదు. కూతుళ్ళు





అడిగే ఏ విషయాన్నైనా తండ్రులు 'కుదరదు'అని చెప్పరు. తమకు చేతనైనంతవరకు కూతుళ్ళను సంతోషంతో పెంచుతుంటారు.

మహిళలు తమ జీవితంలో ఎక్కువ సమయాన్ని గడుపుతుండేది వారి యొక్క తండ్రులతోనే. ఎటువంటి పరిస్థితులలోనైనా తమను కాపాడే ఒకే ఒక వ్యక్తి తండ్రేనని పలువురు మహిళలు నమ్ముతుంటారు. బయటి ప్రదేశాలకు వెళ్ళి ఇంటికి రావడానికి ఆలస్యమవుతున్నప్పుడు, అప్పుడు ఏ సమయం అయినప్పటికీ వేచియుండి పిలుచుకొస్తుండే కాపలాదారుడు తండ్రే.

అమ్మాయిలు పెరుగుతున్నప్పుడు, వారి మనస్సులలో తలెత్తుతుండే సందిగ్ధతలను స్పష్టీకరించి, వారు ఎటువంటి నిర్ణయాలను తీసుకోవాలనే విషయంలో సందిగ్ధతకు లోనవుతున్నప్పుడు, సరైన సూచనలతో ముందుకు నడిపించే మార్గదర్శి నాన్న. ఎటువంటి దారుణమైన పరిస్థితి ఎదురైనప్పటికీ, దాని నుంచి ధైర్యంతో, నమ్మకంతో పరిష్కరించే సూపర్ హీరో నాన్న.

అమ్మకు ఎప్పుడూ తన పిల్లలకు సంబంధించి ఒక విధమైన భయం ఉంటుంటుంది. అది అక్కర యొక్క వ్యక్తీకరణ. అయితే ధైర్యాన్ని పెంపొందించేందుకు తండ్రుల వల్లనే సాధ్యమవుతుంటుంది. ఒక మహిళ జీవితంలో పలు బంధాలు రావచ్చు; పోవచ్చు. అందరూ ఆ యా సందర్భాలకు తగినవిధంగా మారుతుంటారు. కానీ, తల్లిదండ్రులు చివరివరకు ఎలాంటి మార్పులు లేకుండా కూతురిపై ప్రేమాభిమానాలను కురిపిస్తుంటారు.

కూతురి జీవితంలో తండ్రి అనే వ్యక్తి ఒక బంధం మాత్రమే కాదు. ఆయన ఒక స్నేహితుడు, మార్గదర్శకుడు, గురువు, రక్షకుడు అనే ఎన్నెన్నో రూపాలను ధరించి నిలబడుతుంటాడు. అందుకే మహిళలు తమ తండ్రిని అధికంగా అభిమానిస్తుంటారు. ఆయనను తమ యొక్క  మార్గదర్శిగా భావిస్తుంటారు.

తండ్రి యొక్క సరైన మార్గనిర్దేశకత్వం, ప్రేమాభిమానాలు, ఆదరణ ఒక మహిళకు లభించాలి. ఒక మహిళ మొట్టమొదటగా కలుసుకుంటుండే పురుషుడు తన తండ్రే. ఒక పురుషుడు ఏవిధముగా ఉంటాడనే విషయాన్ని ఒక్కొక్క మహిళ తండ్రిని చూస్తూనే తెలుసుకోవడం జరుగుతుంటుంది. కాబట్టి, కూతురు చిన్నారిగా ఉన్నప్పుడే అన్నివిధాలుగా ఓ ముందస్తు ఉదాహరణగా జీవించాల్సిన బాధ్యత తండ్రి భుజాలపై ఉంటోంది.

'మనం అడిగే ఒక విషయం సరిగ్గా ఉన్నట్లయితే, నాన్న ఒప్పుకుంటారు'అనే భావనను కూతురు మనస్సులో బలపరచాలి. 'ఈయనకు ఏ విషయాన్ని చెప్పినా అర్థం చేసుకోడు'అనే విరక్తి భావనను ఏర్పరచకూడదు. అందుకోసం ముందుగా తను మాట్లాడటం కంటే, కూతురు అధికంగా మాట్లాడుతుండే విషయాలను చెవియొగ్గి వింటుండాలి. ఆ విషయం అత్యంత ప్రధానం.

కూతురులు పెద్దవుతున్నప్పుడు భావోద్వేగపరులుగా ఉంటుంటారు. సంతోషం, వేదన, విసుగు, శోకం, ఉత్సాహం అంటూ వివిధ భావోద్వేగాలు వారి మనస్సులలో కలగలసిపోయి ఉంటుంటాయి. వారికి ఎదురవుతుండే పలువిధాలైన అనుభవాలు, వాళ్ళను ఆందోళనకు గురిచేస్తుంటాయి. 'ఏమైనప్పటికీ ఫర్వాలేదు. నాన్నగారు చూసుకుంటారు'అనే నమ్మకాన్ని కూతురు మనస్సులో బలపరచాలి.

ఏ కారణం గురించైనా ఆందోళనతో కోపావేశాలను కురిపించకూడదు. ఎంత పెద్ద తప్పు చేసినప్పటికీ, ఆవేశపడకూడదు. సమస్య యొక్క ఫలితం ఏమిటి, దానికి తగిన పరిష్కారం ఏమిటనే విషయాన్ని గురించి చక్కగా ఆలోచించాలి. 'మా నాన్నలాగ గుణవంతుడైన ఒక యువకుడు నాకు భర్తగా రావాలి'అంటూ కూతురు భావించడమే ఒక తండ్రి యొక్క గొప్పతనం.



# పాఠశాలను పరిచయం చేయండి!

పలు సంవత్సరాలుగా పాఠశాలలో చదువుతుండే పిల్లలే, వేసవి సెలవులకు తదనంతరం మరలా పాఠశాలకు వెళ్ళేందుకు కుదరదని మంకుపట్టు పడుతుంటారు. మొట్టమొదటిసారిగా పాఠశాలకు వెళ్తోన్న పిల్లలను గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వాళ్ళ భయాలను పోగొట్టి, పాఠశాలను ఒక సంతోషానందాలతో కూడిన చోటుగా పరిచయం చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులది; ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఉన్నది. యూనిఫాం, బ్యాగు, లంచ్ బాక్స్ అంటూ అన్నింటినీ తీసుకుని సిద్ధమైనప్పటికీ, కొంతమంది తల్లులకు 'పాఠశాలకు వెళ్ళడాన్ని మన చిన్నారి ఇష్టపడుతోందా? కొత్త స్నేహితులతో కలసిపోవడమనేది జరుగుతుందా? అక్కడ చక్కగా తింటుందా?' అంటూ ఎన్నెన్నో కలతలు. ఈ కలతల నుంచి బయట పడేందుకు కొన్ని సూచనలు :

❖ పిల్లలకు అన్నం తినిపిస్తున్నప్పుడు, వాళ్ళు మంకుపట్టు పడుతున్నప్పుడు సమాధానపరిచేందుకు ఎవరినో దెయ్యములాగ చూపిస్తూ, భయపెట్టకూడదు. పిల్లలను ఇతరులతో కలసిపోయి ఆడుకునేందుకు అనుమతించకపోవడం, దెయ్యం వస్తోంది అంటూ ఒక విచిత్రమైన ఆకారాన్ని పిల్లల మనస్సులలో బలపరచడం వంటి విషయాలు, ఉపాధ్యాయుల పట్ల పిల్లల మనస్సులలో విపరీతమైన భయాలను కలుగజేస్తుంటాయి.

❖ ఆటకాయితనంగా లేక విరక్తి భావనతో పాఠశాలలను గురించి భయం గొలిపేవిధంగా ఏ ఒక్క విషయాన్ని చెప్పకూడదు. ‘‘నువ్వు ఈవిధంగా ఆ బొమ్మే కావాలని పట్టుపట్టావంటే, ఇప్పుడే నిన్ను తీసుకెళ్ళి బడిలో వదలిపెడతాను. టీచర్ నిన్ను బెత్తంతో బాదుతుంది’’ అని చెప్పడం తప్పు. పాఠశాల అనేది ఒక నరకంలాగ, 'ఎవరినైనా కొట్టాలి, ఎవరైనా దొరుకుతారా?' అంటూ ఉపాధ్యాయులు / ఉపాధ్యాయినులు ఎదురుచూస్తున్నట్లుగా పిల్లల మనస్సులలో ఒక భావన బలముగా ముద్రితమైపోతుంటుంది. ఉపాధ్యాయులు / ఉపాధ్యాయినులను కలుసుకోకముందే వారిపట్ల భయాన్ని కలిగించే భావనలను ఏర్పరచకూడదనేది నిజం.

❖ పాఠశాలలను గురించి సంతోషకరమైన విషయాలను పిల్లల మనస్సులలో బలపరచుతుండాలి. అందుకు, చదువును గురించిన మంచి మంచి విషయాలను వారికి చెబుతూనేవుండాలి. ‘‘పాఠశాలకు వెళ్ళడం సంతోషకరమైన ఒక కొత్త అనుభవం. చాలామంది స్నేహితులు దొరుకుతుంటారు. వాళ్ళతో ఆడుతూ, పాడుతూ ఆనందంగా

గడుపవచ్చు. పాఠశాలకు వెళ్ళడము మొదలుపెడితే నువ్వు గబగబ పెరుగుతావు. మమ్మల్ని పెద్దవాళ్ళుగా చేసినది పాఠశాలలే. నువ్వు కూడ మాలాగ పెద్దవాడివిగా మారిపోతావు''అంటూ పిల్లలను ఉత్సాహపరుస్తుండాలి.

❖ పాఠశాలను తెరిచిన మొదటిరోజు, వేగాతివేగముగా పిల్లలను పాఠశాలకు పిలుచుకెళ్ళి, పాఠశాల ప్రవేశద్వారం దగ్గర వదలి, ''లోపలకు పో''అని చెబుతున్నప్పుడు, పిల్లల మనస్సులలో అదొక బలవంతపు చర్యగా అనిపిస్తుంటుంది. పిల్లలు అక్కడే పెదాలను విరుచుకుంటుంటారు. పాఠశాలను తెరవకముందే పిల్లలను అక్కడకు తీసుకెళ్ళి, చూపించేందుకు ప్రయత్నించినట్లయితే, పిల్లల మనస్సులలో పాఠశాల పట్ల ఇష్టం ఏర్పడుతుంటుంది.

❖ సాధారణంగా పిల్లలు తల్లితో సన్నిహితంగా ఉంటుంటారు. కాసేపు తల్లి నుంచి దూరంగా ఉండేందుకు వాళ్ళు ఇష్టపడరు. అందుకే పాఠశాలకు వెళ్ళడం మొదలుపెట్టిన మొదటిరోజు నుంచే ఆ ఎడబాటును భరించలేక ఏడుస్తుంటారు. పాఠశాలలో చేర్పించేందుకు ముందుగానే పిల్లలకు ఒంటరిగా ఉండటాన్ని అలవాటు చేయాలి. పిల్లలను బాధ్యతాయుతమైన రక్షణలో వదలి, కొన్ని గంటలపాటు ఏ పని నిమిత్తమైనా వెళ్ళి రావడం ద్వారా తాత్కాలిక ఎడబాటును పిల్లలకు అలవాటు చేయాలి. 'ఈవిధంగా చేయడం వలన ప్రేమాభిమానాలు తగ్గిపోవు, మరింతగా బలపడుతుంటాయి'అనేది నిజం.

❖ పాఠశాలలను తెరిచేందుకు ముందుగానే, పిల్లలకు పాఠశాల సమయాన్ని అలవాటు చేస్తుండాలి. ఇష్టమొచ్చినట్లుగా నిద్రిస్తూ, అనుకున్న సమయానికి నిద్ర లేస్తుండే పిల్లలను, పాఠశాలకు తీసుకెళ్తుండే తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు.

❖ మొదటిరోజున పిల్లలు ఏడ్చినట్లయితే, కలత చెందవద్దు. రోజంతా ఏడుస్తుంటారని తప్పుగా భావించవద్దు. ఏడుపును వాళ్ళంతటకు వాళ్ళే నిలిపివేస్తారు. పిల్లల ఏడ్పులను ఓ పెద్ద విషయంగా భావించి, ఇంట్లో రచ్చ చేయరాదు. మరుసటిరోజు ఏడిస్తే కొడతానని భయపెట్టకూడదు. ఎంతగా ఏడ్చినప్పటికీ, పిల్లల మనస్సులలో పాఠశాలకు వెళ్ళడాన్ని గురించి తగినంత ఆసక్తిని కలిగించే విధంగా ప్రవర్తించాలి.

❖ ఏదో ఒక పాఠశాలను ఎంపిక చేశాము; అందరూ పంపిస్తున్నట్లుగానే మా పిల్లలను కూడ పాఠశాలకు పంపిస్తున్నామని అనుకుంటూ ఉండిపోకూడదు. పిల్లలకు చదువులాగానే, జీవితానికి సంబంధించిన పద్ధతులు, క్రమశిక్షణ, రక్షణ ముఖ్యాతి ముఖ్యం. అటువంటి విషయాలపట్ల శ్రద్ధ చూపించే పాఠశాలల్లో పిల్లలను చేర్పించడమనేది మీ యొక్క బాధ్యత.

❖ మీ పిల్లలు మొదటిరోజు పాఠశాలలో అడుగుపెట్టినప్పుడే, నేటి పోటీ ప్రపంచములో తను కూడ అడుగుపెడుతున్నట్లుగా అర్థం. ఆ పోటీలను ఎదుర్కొని ముందుకు సాగే మానసిక శక్తి, సహనం, నిరంతర కృషి, పట్టువిడుపులతో కూడిన మనస్తత్వం, అర్థం చేసుకుని కార్యనిర్వహణ చేయగల శక్తియుక్తులు, అపజయాలు ఎదురైనప్పుడు కృంగిపోని దృఢచిత్తం పిల్లలకు అత్యంతావశ్యకం.

❖ పుస్తకాల సంచిలో రోజూ అనవసరంగా పేరుకుపోతుండే కాగితాలను విసిరేసే పద్ధతిని అలవాటు చేయండి. పిల్లల పుస్తకాల సంచిని వారంలో ఒకసారి శుభ్రం చేయండి. టిఫెన్ బాక్సును పెట్టుకుని తీసుకెళ్ళే సంచిని కూడ అప్పుడప్పుడు శుభ్రం చేస్తుండాలి.

❖ నీటిసీసాను (వాటర్ బాటిల్) బ్రష్‌తో కడగడంతోపాటు అప్పుడప్పుడు గోరువెచ్చని నీళ్ళతో కడగాలి. సీసా మూతను కూడ గోరువెచ్చని నీటితో శుభ్రపరచాలి.

❖ అప్పుడప్పుడు ఉతకకుండా వేసుకుంటుండే సాక్సుల్లో ఉంటుండే మురికి, చెమట వలన పిల్లలకు పుండ్లు ఏర్పడవచ్చు. జాగ్రత్త! ●


తేటతెలుపు
భావనలు
THEATA TELUPU
తెలుగు మాసపత్రిక
సంపుటి - 8 సంచిక - 3
జూన్, 2025
విలువైన ప్రచురణ - లోకజ్ఞానసూచిక

గౌరవ సంపాదకులు
**కె.ఆర్. నాగరాజన్**

సంపాదకుడు
**టి.జె. జ్ఞానవేల్**

కార్యనిర్వాహక సంపాదకుడు
**ఐ. అరుణ్**

పుస్తక అలంకరణ - సమాచార సేకరణ
తరు మీడియా (ప్రై) లిమిటెడ్.,
A2, క్రింది అంతస్తు, నెం:110,
ట్రినిటీ కాంప్లెక్స్, నాలుగవ అవెన్యూ,
అశోక్ నగర్, చెన్నై - 600 083.
చరవాణి : 99529 20801
email : contacttharu@gmail.com



ఈ పుస్తకంలోని ఏ ఒక్క భాగమూ ముద్రాపకుని వ్రాత పూర్వకమైన ముందస్తు అనుమతి పొందకుండా మలి ముద్రణ చేయడమో, అచ్చు మరియు అంతర్జాల ముద్రణా విధానాలలో మలి ముద్రణ చేయడమో, కాపీరైట్ చట్టరీత్యా నిషేధించబడినది.




Published by
**K.R. NAGARAJAN**
Published from
10, Sengunthapuram, Mangalam Road
TIRUPUR-641604, TAMILNADU
Phone No : 0421- 4304106
Cell No : 98422 74137

- అమ్మ యొక్క ఆప్యాయతానురాగాలు సముద్రపు అలలు వంటివి. వ్యక్తీకరించబడుతుంటాయి. నాన్న యొక్క ఆప్యాయతానురాగాలు సముద్ర గర్భం వంటిది. బయటకు తెలియదు. కానీ, లోతు అధికం.
- ఒక చిన్నారికి ఈ ప్రపంచంలో అత్యంత భద్రతతో కూడిన చోటు, ఆప్యాయతతో పట్టుకుని నడిపిస్తుండే చేతులే!
- కోటి రూపాయల విలువైన పరుపుపై పడుకుని దొర్లినప్పటికీ రాని నిద్ర, నాన్న ఛాతీపై వాలిపోతున్నప్పుడు వస్తుంటుంది.
- దేవుడిచ్చిన వరం కాదు నాన్న, దేవునిలాగానే వచ్చిన వరం. ప్రాణం పోసిన తండ్రి కంటే ఉత్తములు ఈ ప్రపంచంలో లేరన్నది నిజం. ఆ విషయాన్నే మేము చెప్పాము.
- వేయింతల ప్రేమాభిమానాలను మనస్సులో పెట్టుకుని, శత్రువు లాగ ప్రవర్తిస్తుండే ఒకే ఒక జీవి, నాన్న.
- కళ్ళల్లో కోపాన్ని, హృదయంలో ఆప్యాయతను కలిగి వుంటుండే ఒకే ఒక బంధం, నాన్న మాత్రమే!
- వేయిన్నొక్క బంధాలు ఉన్నప్పటికీ, నాన్న అనే ఒకేఒక బంధం లేకపోయినట్లయితే, అనాథే.
- నాన్న అనేది ఒక అద్భుతమైన పుస్తకం. అది దొరికే వయస్సు మనం ఆ పుస్తకాన్ని అర్థం చేసుకోలేకపోతుంటాము. అర్థం చేసుకోవాలని భావిస్తున్నప్పుడు, ఆ పుస్తకం మనకు దొరకడం లేదు. అదేమిటో?
- దైవానికి 'తండ్రి' అనే పదం కంటే పవిత్రమైన పేరు వేరొకటి ఉండేందుకు అవకాశం లేదు.
- నాన్న అనే చక్రం తిరగడం నిలిచిపోయినట్లయితే, కుటుంబం అనే రథం ముందుకు కదలడం కష్టం.
- తండ్రి నిరుపేదగా ఉన్నప్పటికీ, ఎట్టి పరిస్థితులలో మనలను పేదలుగా పెంచేందుకు ఇష్టపడటం జరుగదు.
- మనకు అత్యంత నమ్మకస్థుడైన మొదటి స్నేహితునిగా ఉంటుండేది నాన్న మాత్రమే.
- నాన్న అనే పదం ఒక మంత్రం. మన వదనాన్ని చూసి, ఈ ప్రపంచాన్ని జయించినట్లుగా భావించే మంచి జీవి.
- నటించడమే తెలియని నిజమైన కథానాయకుడు నాన్నే. 'నాన్న' అనేది కేవలం ఒక పదం మాత్రమే కాదు, నాన్నే బలం, నాన్నే నమ్మకం.

# తండ్రి యొక్క ఘనత!





- నాన్న ప్రేమాభిమానాలతో పెరుగుతుండే ఒక కుమారుడే, తన కుమారునికి అభిమాన పాత్రుడైన తండ్రిగా మారిపోవడం జరుగు తుంటుంది.
- పెద్దగా మాట్లాడని అందమైన బంధం నాన్న. వేయిన్నొక్క బంధాల కన్నా ఉన్నతమైన బంధం నాన్న.
- తన యొక్క కుమారుడు ఆత్మ విశ్వాసం లేక ఇబ్బందులు పడు తున్నప్పటికీ, అతనిపై నమ్మకంతో, అతడిని విజయవంతునిగా మార్చేయగల శక్తి, తండ్రికి ఉంటుంది.
- మనం ఆశించేవాటన్నింటినీ అందిస్తుండేది నాన్న అనే బంధం మాత్రమే!
- ఏమాత్రం నొప్పి పుట్టకుండా కొడుతూ నిద్రపుచ్చు తుండేది అమ్మ. నొప్పి పుట్టేవిధంగా కొట్టి, నిద్రించ కుండా వేదనపడుతుండేది నాన్న.
- నాన్నలు అందరూ రాజులులాగ ఉండటం లేదు. అయితే, నాన్నలు తమ పిల్లలైన అమ్మాయిలను యువరాణులుగా, అబ్బాయిలను యువరాజులుగా పెంచుతుంటారు.
- సొంతకాళ్ళపై నిలబడుతున్నప్పుడే తెలుస్తోంది, మనలను ఇంతకాలంపాటు భరించిన ఆయనకు ఎంతగా నొప్పి పుట్టి వుంటుందనే విషయం. 'నాన్న'.
- తను అనుభవించిన కష్టాలు, తన పిల్లలు ఎట్టి పరిస్థితులలో ఎదుర్కోకూడదని భావిస్తుండేదే నాన్న హృదయం.
- 'నీకు అండగా నేనున్నాను' అని ఎంతమంది చెప్పినప్పటికీ, నాన్న మాటలకు సరితూగవు.
- మొత్తం భారాన్ని తామే భరిస్తూ, తన పిల్లలే, తన ప్రపంచం అనుకుంటూ కృషి చేస్తుండే ఒక్కొక్క తండ్రి, ఈ ప్రపంచాన్ని ప్రేమాభిమానాలతో ముందుకు నడిపిస్తున్నారు.
- ఒక స్త్రీ జీవితంలో సంతోషకరమైన రోజులు అని చెప్పాలంటే, అవి నాన్నతోపాటు గడిపిన రోజులే!
- తండ్రులు ఎప్పుడూ కుమార్తెల ప్రేమాభిమానాలకు బాని సలు. కుమార్తెలు నిత్యం తండ్రుల ప్రేమాభిమానాలకు కట్టు బానిసలు.
- ఒక్కొక్క స్త్రీ, తన భర్తకు మహారాణిగా ఉండకపోవచ్చు, అయితే ఒక్కొక్క స్త్రీ తన తండ్రికి యువరాణి.
- తన తలపై కూర్చోబెట్టుకుని సంతోషించిన తండ్రిని, ఎట్టి పరిస్థితులలో తల వంచుకునేవిధంగా చేయకూడదు.
- తను చూసిన ప్రపంచాన్ని, తన పిల్లలు కూడ చూడాలని ఆశపడుతుంటుంది అమ్మ. తను చూడని లోకాన్ని కూడ తన పిల్లలు చూడాలని ఆశిస్తుంటాడు నాన్న.
- నాన్న...అదొక పదం కాదు. మనకోసమైన జీవితం!
- భార్యకు ఇది నచ్చుతుంది, కుమారునికి అది నచ్చుతుంది, కుమార్తెకు ఇది నచ్చుతుంది అనుకుంటూ జీవిస్తుండే తండ్రి ఒక విషయాన్ని మాత్రం మరచిపోవడం జరుగుతోంది, తనకు నచ్చిన విషయం ఏమిటనేది?
- ప్రకృతి సృష్టించినవానిలో అత్యున్నతమైనది, తండ్రి యొక్క హృదయం! ఆయన హృదయం కురిపిస్తుండే ఆప్యాయత అనురాగాలే మన యొక్క సంతోషం. ●



# ప్రప్రథమంగా తండ్రి అవుతున్నప్పుడు...

ప్రసవగది తలుపు దగ్గర తపస్సు చేస్తున్నట్లుగా వేచియుండి, పసికందు మొట్టమొదటి ఏడుపును విని, కొన్ని నిముషాలలో లేతమొగ్గ వంటి తన చిన్నారిని చేతులతో ఎత్తుకుంటున్నప్పుడు, ఒక పురుషుడు తండ్రి అనే భావోద్వేగాన్ని పొందుతుంటాడు. అయితే నిజం ఏమిటంటే, భార్య గర్భం దాల్చినప్పుడే, పురుషుడు తండ్రిగా మారిపోతున్నాడు. ప్రప్రథమంగా తండ్రిగా అవుతున్నాడు. కొంత మందికి భయం, ఆందోళన వెంటాడుతుంటాయి. పజిల్ వంటి ఓ కొత్త ప్రపంచంలోకి అడుగుపెడుతున్నట్లుగా అనిపిస్తుంటుంది. అవన్నీ అనవసరమైన భయాలు. ఈ ప్రపంచంలో మీకంటే ముందు ఎన్నో కోట్లమంది తండ్రులుగా పిల్లలను పెంచి పెద్దజేశారు. ఆ క్రమంలో మీరూ చేరిపోతున్నారు. ఏ ఒక్కరూ చేయని విషయాన్ని మీరు చేయబోవడం లేదు.

పిల్లల పెంపకానికి సంబంధించిన గైడు అంటూ ఏమీ లేదు. ఒక్కొక్క చిన్నారి ఒక్కొక్క ప్రత్యేకతను కలిగి వుంటుంది. ఆ చిన్నారి ప్రత్యేకమైన అనుభవాలతో పెంచి పెద్దజేయాలి. అయినా కొన్ని కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి.

❖ భార్య గర్భాన్ని ధరించిన మొదటి మూడునెలలలోపు ఏ వైద్యుని సలహాలను స్వీకరించాలనే విషయానికి సంబంధించిన నిర్ణయాన్ని తీసుకోవాలి. భార్య యొక్క శారీరక ఆరోగ్యం, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడం అంటూ అన్ని విషయాలలో శ్రద్ధ వహించాలి. ఏ ఆసుపత్రిలో ప్రసవం జరిపించాలనే విషయాన్ని గురించి కూడ ముందస్తు నిర్ణయాన్ని తీసుకోవాలి. ఒక్కొక్కసారి వైద్యుని సంప్రదించేందుకు వెళ్తున్నప్పుడు, భార్యతోపాటే వెళ్ళి రావడాన్ని మరువరాదు.

❖ ఎవరి సలహాలను వినాలనే విధంగానే, ఎవరి సలహాలను పట్టించుకోకూడదనే విషయంలో కూడ స్పష్టత ఉండాలి. మొట్ట మొదటిసారిగా తల్లిగా మారుతోన్న ఒక్కొక్క మహిళకు, ఎవరెవరో సలహాలు చెబుతుంటారు. అక్కరతో వారు చెబుతుండే విషయాలలో కొన్ని తప్పులు కూడ ఉంటుంటాయి. అనుభవజ్ఞులైన వైద్యుల సలహాలను పాటించడమే సరైన పద్ధతి.

❖ పిల్లలను గురించి నాకేమీ తెలియదే, పిల్లలను జాగ్రత్తగా చేతులతో పట్టుకుని ఎత్తుకోవడం కూడ తెలియదనుకుంటూ కలత చెందవద్దు. ప్రతి ఒక్కరూ తండ్రియైన తదనంతరమే ఆయా విషయాలను నేర్చుకుంటున్నారు. మీరు నేర్చుకుంటారు, కలత చెందవద్దు.

❖ గర్భం ధరించినప్పట్నుంచి, బిడ్డను ప్రసవించేంతవరకు వరుసగా ఎన్నెన్నో ఖర్చులు ఎదురవుతుంటాయి. అన్నింటికీ తగిన విధంగా డబ్బులను సిద్ధంగా ఉంచుకోవాలి.

❖ చాలామంది పిల్లలకోసం అంటూ ముందుగానే కొన్ని కొన్నింటిని కొనిపెడుతుంటారు. దుస్తులను కూడ కొంటుంటారు. ఒక్కొక్క కుటుంబంలో కొన్ని కొన్ని నమ్మకాలు, సాంప్రదాయాలు ఉంటుంటాయి. వాటిని పాటించేందుకు ప్రయత్నించండి. కొన్ని నెలలలో దోగాడటాన్ని మొదలుపెడుతుండే చిన్నారి, ఇల్లంతా తిరగడాన్ని మొదలుపెట్టడం జరుగుతుంటుంది. ఇల్లు అంతా వస్తువులతో నింపివేసినట్లయితే, చిన్నారికి ఇబ్బందిగా ఉంటుంటుంది. గృహోపకరణాలు, ఫర్నిచర్ తక్కువగా, ఖాళీప్రదేశం ఎక్కువగా నున్న ఇల్లే, చిన్నారులకు తగిన ఇల్లు.

❖ పసికందుగా ఉన్నప్పుడు, చిన్నారిని పరామర్శించడంలో తండ్రి వంతు తక్కువే. అప్పుడు చిన్నారి యొక్క తల్లికే అధికమైన పరామర్శ అవసరమవుతుంటుంది. ప్రసవసమయంలో మానసిక ఒత్తిడి, విశ్రాంతిలేని పరిస్థితుల వలన ఎదురవుతుండే విసుగు తల్లులను పీడిస్తుంటుంది. ఆ విషయాన్ని అర్థం చేసుకుని భార్యకు తగిన



సాయాలను చేస్తుండాలి. మిగతా రోజులలో మీరు ఎలాగ ఉన్నార నేది ప్రధానం కాదు. ఇలాంటి పరిస్థితులలో మీరు ఎంతటి ఆదరాభి మానాలతో ప్రవర్తించారనే విషయాన్నే భార్య జీవితాంతం గుర్తు పెట్టుకోవడం జరుగుతుంటుంది.

❖ ఈ రోజులలో ముఖ్యంగా నిద్రను కోల్పోవడం జరుగు తుంటుంది. పిల్లల నిద్ర సమయాన్ని అనుసరించే తల్లిదండ్రులు నిద్రించేందుకు కుదురుతుంటుంది. పగలంతా నిద్రపోతుండే చిన్నారి, రాత్రిపూట ఎక్కువసేపు మేలుకునే ఉంటుంది. చిన్నారి నిద్రిస్తోన్న సమయంలో అమ్మ నాన్నలు ఒకరి తరువాత ఒకరు నిద్రించడాన్ని అలవాటు చేసుకోవడమే సరైన పద్ధతి.

❖ ఇన్ని రోజులుగా భార్య భర్త మాత్రమే అంటూ కొనసాగిన జీవితాన్ని ఒక చిన్నారి తలక్రిందులుగా మార్చేస్తుంటుంది. తల్లి, ఎక్కువ సమయాన్ని చిన్నారితోనే గడపాల్సిన ఆవశ్యకత వలన, తండ్రి విడిగానే ఉండాల్సిన పరిస్థితి ఎదురవుతుంటుంది. ఈ ఒంటరి తనాన్ని అలవాటు చేసుకోవాలి.

❖ పసిపిల్లలు అకస్మాత్తుగా కారణమనేదే లేకుండా అప్పుడ ప్పుడు ఏడుస్తుంటారు. జోలపాటలు పాడినప్పటికీ, ఏడుపు ఆప కుండావున్నట్లయితే సందిగ్ధత ఎదురవుతుంటుంది. అలాంటి సమ యాలలో వైద్యుని దగ్గరకు వెళ్లి, తగిన సలహాలను పొందేందుకు సిద్ధంగా ఉండాలి.

❖ చిన్నారితో అమ్మకు బంధనం ముడిపడినట్లుగానే, తండ్రికి కూడ బంధనం ఏర్పడటమనేది ముఖ్యాతిముఖ్యం. పసికందులకు దృశ్యాలు సరిగ్గా తెలియకపోయినప్పటికీ, తమ దగ్గరున్నవారి వాసన, గొంతు, ఆదరణ మొదలైనవాటిని తెలుసుకోవడం జరుగుతుం టుంది. పసికందును బుజ్జగించడం, జోకొట్టడం, వారిని భద్రంగా ఊయలలో పడుకోబెట్టి జోలపాటను పాడటం అంటూ తండ్రిగా ఈ పనులను చేయాలి. ఆ చిన్నారి మిమ్మల్ని వదలదు.

❖ చిన్నారి యొక్క దుస్తులు, బొమ్మలు, మందులు అంటూ ఇల్లంతా ఎన్నో వస్తువులు అక్కడక్కడ కనబడుతుంటాయి. వీటికి మధ్యనే అమ్మ, నాన్న పనులను చక్కబెట్టాల్సివుంటుంది. ఈ జీవన శైలిని అలవాటు చేసుకోవాలి.

❖ చిన్నారి కొంచెం పెరగడం మొదలుపెట్టగానే, ఇల్లంతా దోగాడటం మొదలుపెడుతుంది. అప్పుడు ఇంటిని వారికి భద్రత కల్పించేవిధంగా మార్చివేయడమనేది నాన్న యొక్క బాధ్యత. పిల్లలు





చేతులతో లాగేటంత ఎత్తులోనున్న వస్తువులను అక్కడ్నుంచి తీసి వేయడం, కత్తులను, కొడవళ్ళను పిల్లలకు అందనంత ఎత్తులో పెట్టడం, పిల్లలు నోట్లో పెట్టుకునేంత సైజులో ఉంటుండే వస్తువులను వారి చేతులకు అందకుండా చూసుకోవడం వంటి విషయాలపట్ల తగిన జాగ్రత్తలను పాటించాలి.

❖ పిల్లలు భోజనం చేస్తున్నప్పుడు సాయపడుతుండటం, మంచినీళ్ళను త్రాగించడం వంటి సందర్భాలలో తండ్రి సాయపడాల్సి ఉంటుంది. భోజనం చేసేందుకు తిరస్కరిస్తుండే పిల్లలకు వినోద కార్యక్రమాలను చూపిస్తూ తినిపించవచ్చు. పిల్లలు భోజనం చేసిన తదనంతరం, వారి చేతులను శుభ్రపరచడం, పిల్లలు స్నానాలు చేస్తున్నప్పుడు తగిన సాయం చేయడం ద్వారా పిల్లలకు - తండ్రికి మధ్యనున్న బంధం మరింతగా బలపడుతుంటుంది. ఇటువంటి అవకాశాలను ఏమాత్రం జారవిడుచుకోకూడదు.

❖ చిన్నారి నడవడం మొదలుపెట్టిన తరువాత, మొట్టమొదటి సారిగా బయటకు పిలుచుకుని వెళ్ళడం, తనకు ఓ గొప్ప అను భవం. ఇంటికి బయటనున్న ఓ పెద్ద ప్రపంచాన్ని ఆ చిన్నారికి ఒక తండ్రి పరిచయం చేయడమనేది ఈ పయనం ద్వారానే మొదలవు తుంటుంది. ఇటువంటి పలు పయనాలు, పిల్లలు అడిగే ప్రశ్నలకు తండ్రి చెబుతుండే జవాబులు, ఆ యా పిల్లలకు నూతన అనుభవా లను కలిగిస్తుంటాయి. తండ్రికి కూడ కొత్త అనుభవాలు లభిస్తుం టాయి. చిన్నారులతో మాట్లాడుతున్నప్పుడు కాలం యొక్క పరుగు లను గురించి మనకు తెలియదు. కాబట్టి ఈ విషయంలో తగిన జాగ్రత్తలను తప్పకుండా పాటించాలి. ●



## తను పెద్దవాడయ్యాడు!

ఆ తల్లికి, జరిగే తంతు విచిత్రంగా అనిపిస్తోంది. కుమారుడు ఉద్యోగంలో చేరి, సంపాయించడమనేది గత ఏడెనిమిది నెలలుగా జరుగుతోంది. అయితే, అతను తన జీతాన్ని ఏమి చేస్తున్నాడనే విషయాన్ని గురించి నాన్నకు చెప్పడం లేదు; అమ్మకు చెప్పడం లేదు. ఆ విషయాన్ని గురించి కుమారుడిని ప్రశ్నించ దానికి తల్లి వెనక్కి తగ్గింది. ''తను వృథా ఖర్చులు చేస్తున్నాడేమో? మీరైనా అడగండి''అంటూ భర్తను ప్రశ్నించగా, అందుకు భర్త, ''తను ఇప్పుడు పెద్దవాడయ్యాడు. మన పెంపకంలో పెరిగినవాడు. తప్పేమీ చేయడులే. ఆ విషయమై మనం ప్రశ్నలతో తనను ఇబ్బంది పెట్టకూడదు. తనే మనకు చెబుతాడు. కొంచెం ఓపిగ్గా ఉండు''అంటూ బదులిచ్చాడు.

ఆ వారం చివర్లో ఒకరోజు, ఆ కుమారుడు కార్యాలయం నుంచి త్వరగా ఇంటికి చేరుకుని, కాలింగ్‌బెల్‌ను నొక్కాడు. ''బయటకు వచ్చి చూడండి''అంటూ తల్లిదండ్రులిద్దరినీ పిలిచాడు. తల్లిదండ్రులు బయటకు వచ్చి చూడగా, అక్కడ ఒక కొత్త కారు కనిపించింది. ''నీ కారా?''అని సంతోషంగా ప్రశ్నించాడు నాన్న. ''లేదు నాన్నా, అది మీ కారు. మీరు ఉపయోగించుకునేందుకు నేను మీకు అందిస్తోన్న బహుమతి''అని బదులిచ్చాడు ఆ కుమారుడు. ''మీరు చెప్పింది నిజమే, మన అబ్బాయి పెరిగి పెద్దవాడయ్యాడు''అంటూ సంతోషానందాలతో తన భర్తతో చెప్పింది ఆ భార్య. తమ కుమారునివైపు చూస్తూ ఆ తల్లిదండ్రులు ఆనందభరితులైపోయారు.



## ప్రేమను కురిపించే సింహం తండ్రి!

సింహాలకు సంబంధించినంతవరకు పిల్లలకు ఆహారాన్ని అందించడంతో మొదలుపెట్టి, వాటికి తగిన రక్షణ కల్పిస్తుండటం వరకు, అన్నింటిని చూసుకోవడమనేది తల్లి యొక్క బాధ్యత. తండ్రి సింహానికి ఈ విషయమై ఎటువంటి బాధ్యతలు ఉండవు. అయితే, తల్లిలాగ ప్రేమను కురిపించే ఒక సంఘటన జరిగింది. భారతదేశంలోని గుజరాత్ రాష్ట్రంలోనున్న అటవీప్రాంతంలో 'పెదియానార్'అనే మగసింహం జీవిస్తోంది. ఈ సింహానికి తోడుగానున్న ఆడసింహం, రెండు సంవత్సరాలకు ముందు అడవిని దాటుకుని వెళుతున్నప్పుడు, విద్యుత్ కంచెలో ఇరుక్కుని చనిపోయింది. ఆ సమయంలో ఈ జంటకు మూడు పిల్లలు పుట్టి, మూడునెలలు కూడ దాటలేదు.

సాధారణంగా సింహాలు గుంపులుగా జీవిస్తుంటాయి. ఇటువంటి సమయాలలో గుంపులోనున్న వేరే ఆడసింహాలు ఈవిధంగా తల్లిని కోల్పోయిన పిల్లలను పెంచుతుంటాయి. అయితే ఈ సింహాలగుంపులో ఆడసింహాలు లేవు. అందుకే

## ఇప్పుడు కూడ ఇస్తూనేవుంటాడు!

తండ్రి, తనను ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ చదివిస్తుండటం వలన, ఎప్పటికైనాసరే, తన అవసరాలకోసం డబ్బులను అడిగేందుకు వెనక్కి తగ్గుతుంటాడు కుమారుడు. వేయి రూపాయలు అవసరమవుతుండే సమయంలో ''500 రూపాయలు దొరుకుతాయా నాన్నా?'' అని సందిగ్ధంతో అడుగుతుంటాడు. తండ్రి వేయిరూపాయలను అందిస్తుంటాడు. తన అవసరాన్ని గ్రహించి, పలు సమయాలలో అడగ కుండానే డబ్బులను అందిస్తుండే తండ్రి గుణగణాలను చూస్తూ, ఆశ్చర్యంలో మునిగిపోతుంటాడు ఆ కుమారుడు. అప్పుడే అతనికొక విషయం అవగతమయ్యింది. తన తండ్రి లెక్కలు వేసి డబ్బులను అందించడం లేదు. ఆప్యాయతానురాగాలతో అందిస్తున్నాడనే విషయం!

కుమారుడు ఉద్యోగంలో చేరి మొట్టమొదటిసారిగా ఊరుకు చేరుకున్నాడు. సెలవురోజులు ముగిసి, మరలా కార్యాలయానికి బయలు దేరుతున్నప్పుడు, ఆ కుమారుని ''డబ్బులున్నాయా బాబూ?''అని అడిగిన ఆ తండ్రి, పర్సును తీసి, 500 రూపాయలను చూపించాడు. అప్పుడు కూడ ఆ తండ్రి, ''దారిలో చిల్లర అవసరమవుతుంది. తీసుకో''అంటూ 100 రూపాయల నోట్లు ఐదింటిని అందించాడు.

## నాన్న మారనే లేదు!

కళాశాల చదువును ముగించిన కుమారుడు, ఉద్యోగంలో చేరి, మొదటి నెల జీతాన్ని అందుకున్నాడు. 40 వేల రూపాయలు. కొన్ని దశాబ్దాలుగా పని చేస్తోన్న తండ్రి, ఇంత మొత్తం జీతాన్ని ఇప్పుడే అందుకుంటున్నాడు. కుమారుడు మాత్రం ప్రారంభంలోనే అంతటి మొత్తాన్ని జీతంగా అందుకుంటున్నాడు. ముందుగా ఈ విషయాన్ని తన తండ్రికి చెప్పాలని ఆశించాడు. 'బాధ్యత లేకుండా ఊరంతా తిరుగుతున్నావ్', 'బండిని ఎందుకింత వేగంగా నడుపుతున్నావ్?', 'ఎక్కడెక్కడ తిరుగుతూ ఇంత ఆలస్యంగా ఇంటికి వస్తున్నావ్?'అంటూ తిడుతుండే నాన్న , ఇప్పుడు తన గొప్పతనాన్ని అర్థం చేసుకోవాలని భావించాడు సదరు కుమారుడు.

వెంటనే తండ్రికి ఫోన్ చేసి, తనకు జీతం అందిన విషయాన్ని గురించి చెప్పాడు. ''మీకు ఏమి తీసుకుని వచ్చేది?''అని అడిగాడు. ''నాకేమీ వద్దు బాబూ, అమ్మ దగ్గర మాట్లాడు''అంటూ ఫోన్‌ను భార్యకు అందించాడు ఆ తండ్రి. ''ఏంటమ్మా, మీ ఆయన మారనే మారడా?''అంటూ తన తండ్రిని ఎప్పటిలాగానే తిట్టాడు. 20 వ తేదీ దాటగానే, అతను తీసుకున్న జీతం అంతా ఖర్చు అయిపోయింది. మొట్టమొదటగా పొందిన జీతాన్ని, సంతోషానందాలతో తన ఇష్టమొచ్చినట్లుగా ఖర్చు చేశాడు. కార్యాలయం నుంచి జీతాన్ని పొందేందుకు ఒక బ్యాంకు ఖాతా ఉండగా, తను చదువుకుంటున్నప్పుడు నెలసరి ఖర్చులకోసం నాన్న పంపిస్తుండే డబ్బులకు సంబంధించి ఒక బ్యాంకు ఖాతా అలాగే ఉంది. తను ఉద్యోగంలో చేరడం వలన, ఇకపై తనకు నాన్న డబ్బులను పంపించడని భావించాడు సదరు కుమారుడు. అయితే ఎప్పటిలాగానే ఆ తండ్రి, ఈనెల కూడ డబ్బులను పంపించాడు. ఫలితంగా నెల చివరి ఖర్చులకోసం ఇబ్బందులు లేవు.

ఆ తరువాత నెలలలో కూడ ఆ తండ్రి డబ్బులను పంపించడం నిలిపివేయలేదు. ఎప్పటిలాగానే ఆ సంవత్సరం కూడ తన కుమారునికి దీపావళి, సంక్రాంతి పండుగరోజులలో, పుట్టినరోజు సందర్భంగా నూతన వస్త్రాలను కొనిచ్చాడు. 'చేతికి డబ్బులు అందగానే నేనే మారిపోయాను. నాన్న మారనే లేదు!' అని భావిస్తూ సిగ్గుతో తల దించుకున్నాడు ఆ కుమారుడు.

అటువంటి అద్భుతం జరిగింది. పెదియానార్, తన పిల్లలను ఒక తల్లిలాగ పరామర్శించడం మొదలుపెట్టింది. పిల్లలకు ఆహారాన్ని అందిస్తూ, అవి కొంచెం పెద్దవగానే, వేటాడటాన్ని అలవాటు చేసింది. ఈవిధంగా ఒక తల్లిలాగ, ఆ పిల్లలను రెండు సంవత్సరాలపాటు పెంచి పెద్దజేసింది. ఆ పిల్లలు ఒంటరిగా వెళ్ళి వేటాడి, ఆహారాన్ని అందుకోవడం మొదలయ్యింది.

సాధారణంగా మగసింహాలు, తోడును కోల్పోయిన తదనంతరం వేరే ఆడసింహాన్ని వెదుక్కుంటూ వెళ్తుంటాయి. అయితే పెదియానార్ సింహం, తనను వెదుక్కుంటూ వచ్చిన ఆడసింహాలను తరిమివేసింది. 'సవతి తల్లి దగ్గర తన పిల్లలు చిత్రవధలను అనుభవించ కూడదు'అనే భావనే పెదియానార్ ఆడసింహాలను తరిమేయడానికి వెనుకనున్న కారణం కావచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఇదొక అరుదైన సంఘటనగా భావించబడుతోంది.



# నాన్నకు తగిన గౌరవమర్యాదలను అందించండి!

వృద్ధాప్యంలో ఒంటరితనం నరకం. అదేసమయంలో నాన్న మాత్రం ఒంటరిగా ఉండటం వ్యథాభరితం. తండ్రి ముందుగానే స్వర్గస్థులై, తల్లి మాత్రమే వృద్ధాప్యంలో ఒంటరిగా ఉన్నట్లయితే, కొడుకులు లేక కూతుళ్ళు ఇళ్ళల్లో ఉంటూ మనుమలు - మనుమరాళ్ళు కాలాన్ని గడపడం జరుగుతుంటుంది. ఆ వైనం తండ్రికి తెలియదు. తుదిశ్వాస వరకు ఆయనకు ఒంటరితనమే.

తన అవసరాలన్నింటినీ భార్య దగ్గర అడిగి, తీర్చుకోవడమనేది వయస్సుపైబడిన తండ్రి యొక్క లక్షణం. లేకపోతే, ఆయనకు ఏమేమి అవసరమవుతుంటాయనే విషయాన్ని గ్రహించి, భార్య నెరవేరుస్తుంటుంది. జీవిత సహచరిని కోల్పోయిన నాన్న యొక్క చివరి దశ ఎక్కువగా మౌనంతో, బహిష్కరణతో, ఒంటరితనంతో కొనసాగుతుంటుంది. అందుకనే పలువురు పెద్దలు, నిత్యం తాము కృషి చేస్తూనే వుండాలనీ, పదవీ విరమణ పొంది ఒక మూలకు వెళ్ళేందుకు ముందుగానే, తమ జీవితాలు ముగియాలని భావిస్తున్నారు.

తన భార్యను కోల్పోయిన తండ్రి యొక్క ఒంటరితనం చాలా వ్యథాభరితమైనదనే విషయాన్ని అర్థం చేసుకోవాలి. కుటుంబానికి పెద్ద, అధికారాన్ని చెలాయించిన వ్యక్తి, సంపాయించిన వ్యక్తి, తగిన గౌరవమర్యాదలను పొందిన వ్యక్తి అంటూ ఇంతకాలంపాటు జీవితాన్ని కొనసాగించిన వ్యక్తి అకస్మాత్తుగా ఒంటరిగా మారిపోతున్నాడు. అప్పటివరకు కుటుంబంలో ఏ ఒక్కరినీ, ఏమీ అడగని వ్యక్తిగానున్న మనిషి. ఇవ్వడమే అలవాటుగా మార్చేసుకున్న వ్యక్తి. అందుకే వృద్ధాప్యంలో కూడ నోరు తెరచి దేనిని అడగటమనేది జరుగదు. కుటుంబ సభ్యులే ఆయన అవసరాలను గమనిస్తూ, నెరవేర్చాలి.

కుమారుడు, కోడలు, మనుమలు, మనుమరాళ్ళు అంటూ కుటుంబముతోపాటే ఉన్నప్పటికీ, ఒంటరిగా ఉంటున్నట్లుగా భావిస్తుండే తండ్రుల సంఖ్య అధికం. సదరు ఒంటరితనం భావన వృద్ధాప్యంలో మరణాన్ని త్వరగా ఆహ్వానిస్తుంటుంది. శారీరక, మానసిక ఆరోగ్యాలు బాధింపుకు లోనయ్యే అవకాశాలు ఉంటుంటాయి. కార్టిసాల్ అనే స్ట్రెస్ హార్మోన్ అధికంగా స్రవించబడుతుండటం వలన రోగనిరోధక శక్తి తగ్గిపోతుంటుంది. తత్ఫలితంగా మధుమేహవ్యాధి, హృద్రోగసమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది.

**వృద్ధాప్యంలో ఒంటరితనం నుంచి తప్పుకునేందుకు నాన్న చేయవలసినవి :** తనకు ఆప్తులైన వ్యక్తులు చెప్పే విషయాలను చెవియొగ్గి వినాలి. కుటుంబసభ్యులు తమకు ఇష్టమైన పనులను చేసుకుంటున్నప్పుడు, ఉత్సాహపరుస్తూ, అభినందించాలి. వారు మీతో కలసిపోతుంటారు. కొత్తగా దేనినైనా నేర్చుకునేందుకు ప్రయత్నించాలి. చిన్నపిల్లలతో ఎక్కువగా మాట్లాడండి. మీకు తెలిసిన విషయాలను ఇతరులకు నేర్పండి. సామాజిక సేవా సంస్థలతో కలసిపోయి సేవలను చేయవచ్చు. పెంపుడు జంతువులను పెంచవచ్చు.

**తండ్రి ఒంటరితనాన్ని తొలగించేందుకు కుటుంబసభ్యులు చేయవలసినవి :** ఆయినకు మీతో చెప్పుకోలేని ఖర్చులు ఉండవచ్చు. ఆయన అవసరాలకోసం ఏమీ ప్రశ్నించకుండానే కొంత డబ్బును అందజేయండి. ఆయనకు చదివే అలవాటు ఉన్నట్లయితే, దినపత్రికలు, వార,మాస పత్రికలను కొనివ్వండి. ఆయన చరవాణికి రీఛార్జ్ చేయడం, ఆయన ఇష్టపడే కార్యక్రమాలను చూసేందుకు విడిగా ఒక టీ.వి ని కొనివ్వవచ్చు. లేకపోతే మీతోపాటు కూర్చుని ఆయనకు ఇష్టమైన కార్యక్రమాలను చూసేందుకు అనుమతించండి. ఆయనను ఒక మూల కూర్చోబెట్టకుండా ఆయనకు ఇష్టమైన పనులను చేసేందుకు తగిన అవకాశాలను కల్పించండి. కుటుంబంలో తను కూడ ఒక అంగమనే విషయాన్ని ఆయన అవగతం చేసుకోవడం జరుగుతుంటుంది. ఆయన దగ్గర్నుంచి మనుమలు, మనుమరాళ్లను విడదీయరాదు. ఆ చిన్నారులతో కలసిపోవడమే ఆయన మనోవేదనలను మాయం చేసేందుకు తగిన మందు.

నాన్నను మర్యాదగా చూడండి...ఆయన గౌరవించదగిన వ్యక్తి!



Owned, Published by K.R. NAGARAJAN, Published from 10, Sengunthapuram Mangalam Road, TIRUPUR - 641 604 & Printed by B. ASHOK KUMAR at RATHNA OFFSET PRINTERS, 40, Peters Road, Royapettah, Chennai - 600 014. Editor : T.J. GNANAVEL


RAMRAJ
mithu®
TOWELS
ప్రతిరోజును
తాజాతనంతో మొదటి
స్పర్శతో ప్రారంభించండి.
VARIETIES
Bamboo Towels | Terry Towels
Signature Towels
Striped & Chequered Towels
Shop Online at
www.ramrajcotton.in
Premium Cotton
High Absorption
Quick Drying
Super Soft
Non-Allergic to Skin
Range of Colours & Patterns

Theata Telupu Monthly - Postal Registration No.TN/TRU/29/2023-2025. Registered with the Registrar of Newspapers for India under No.TNTEL/2017/74075. Day of Publishing : 01-06-2025. Posted at Tirupur BPC on 5th of every month.

Back To School

RAMRAJ
INNERWEAR

లోపల - బయట సౌకర్యంతో
ప్రతి స్కూల్ రోజులో
సిద్ధంగా ఉన్నాయి.

అత్యంత మృదువైన, చెమటను పీల్చుకోగల కాటన్‌తో
తయారుచేయబడిన రామ్‌రాజ్ కాటన్ లోదుస్తులు
ఉదయం నుండి సాయంత్రం వరకు మీ
పిల్లలతోపాటు కదులుతుంటాయి.

CONFIDENCE
FOR
STUDENTS




SUKRA® SUPER FINE COTTON VESTS | ROMEX® SUPERIOR BANIANS | RISE-UP® PREMIUM BANIANS | ACOSTE® LUXURY INNERWEARS | Breeze® Eye Let Vests | WinStripe® STRIPED BANIANS | ARCHERY® GYM VEST | COMPACT® PREMIUM COTTON RIB VESTS | LITTLE STARS® KIDS INNERWEARS

Available at Ramraj Showrooms and All Leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in